


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com
శనివారం | 9 డిసెంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 48
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

GOVERNMENT OF TELANGANA

# కొలువుదీరిన 2 రోజుల్లోనే 2 గ్యారంటీలకు శ్రీకారం

నేడే రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ॥ **శ్రీ రేవంత్ రెడ్డి** గారి చేతుల మీదుగా ప్రారంభం




## మహాలక్ష్మి

### మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

మహిళా సాధికారత దిశగా తొలి అడుగు

- తెలంగాణ స్థానిక మహిళలు, విద్యార్థినులు మరియు ట్రాన్స్ జెండర్లకు సదవకాశం
- TSRTC పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, సిటీ మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం
- తెలంగాణ రాష్ట్ర పరిధిలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం

## చేయూత

### రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం ₹10 లక్షలు

ఆరోగ్య తెలంగాణ వైపు మరో అడుగు

- రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం
- అన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రుల్లో తక్షణమే అమలు
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా అమలులో పటిష్ట చర్యలు

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

## ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం!



## ప్రతిపక్షాల ఓట్లను అధికార పార్టీ తొలగిస్తోంది : ఈసీకి చంద్రబాబు నాయుడు లేఖ

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో అధికార పార్టీ ఓట్ల అవకతవకలకు పాల్పడుతోందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి చంద్రబాబు లేఖ రాశారు. ఎలక్టోరల్ మాన్యువల్ 2023 ప్రకారం మార్పులు జరగట్లేదు. క్షుణ్ణంగా పరిశీలించి డబుల్ ఎంట్రీలను తొలగించాలి. ఇప్పటికీ డబుల్ ఎంట్రీలు గుర్తిస్తూనే ఉన్నారు. ఓటరు జాబితాలో ఇంకా మరణించిన వారి ఓట్లున్నాయి. ఆన్‌లైన్‌లో ఇష్టానుసారంగా ఓట్లు నమోదు చేస్తున్నారు. ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారు. మా అభ్యంతరాలపై ఇప్పటికీ దృష్టిపెట్టలేదు. ఓట్లను తొలగించాలంటే కచ్చితమైన ఆధారాలు చూపించాలి. ఎలాంటి విచారణ లేకుండానే ఓట్లను తొలగిస్తున్నారు. ఓట్ల అవకతవకలు పునరావృతం కాకుండా ఈసీ చూడాలని ఈసీకి రాసిన లేఖలో చంద్ర బాబు పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలోని అవకతవకలు, దొంగఓట్లు వైసీపీ ఆదేశాలతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులు, కిందిస్థాయి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. ఫామ్-6, ఫామ్-7 ల దుర్వినియోగం.. ఒకే డోర్ నెంబర్లోని ఓట్లను వివిధ పోలింగ్ బూత్ లకు మార్చడం.. చనిపోయిన వారి ఓట్లు తొలగించకపోవడం, అభ్యంతరాలన్నీ పరిష్కరించాకే జనవరిలో తుది ఓటర్ల జాబితాను విడుదల చేయాలని, బూత్ లెవల్ ఆఫీసర్ మొదలు నియోజకవర్గ స్థాయి ఎన్నికల అధికారి.. సీఈవో (చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్) సర్టిఫై చేశాకే తుది ఓటర్ల జాబితా వెలువరించాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

# మీ వెంట నేనున్నా



- వాలంటీర్ల ద్వారా రూ.2500 సాయం
- ప్రతి ఇంటికి వాలంటీర్ వచ్చి రూ. 2,500 ఇస్తారు
- జగనన్నకు చెబుదాం 1902కు ఫోన్ కొట్టండి
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

తిరుపతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుపతి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం జగన్ పర్యటించి రైతులతో మాట్లాడారు. వాకాడు మండలంలోని స్వర్ణముఖి నదికట్ట తెగి నష్టపోయిన ప్రాంతాలను సీఎం జగన్ పరిశీలించారు. ఈ క్రమంలో నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామని ముఖ్యమంత్రి జగన్ హామీ ఇచ్చారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నాలుగైదు రోజుల్లో భారీ వర్షం కురిసింది. మనకు వచ్చిన కష్టం, మనకు వచ్చిన నష్టం వర్ణణాతీతమే. వరుసగా వర్షాలు పడటంతో రైతులు నష్టపోయారు. సాయం కోసం 92 రిలీఫ్ కేంద్రాలను పెట్టడం జరిగింది. 60 వేల మంది బాధితులకు 25 కేజీల రేషన్ బియ్యంతో పాటు నిత్యావసరాలను పంపిణీ చేయడం జరిగింది. ప్రతీ ఇంటికి రూ. 2,500 ఇచ్చాము. ఏ ఒక్కరికీ నష్టం జరగనివ్వం. ఏ రాష్ట్రంలో లేని విధంగా వాలంటీర్ వ్యవస్థ మన దగ్గరే ఉంది. ప్రతీ ఇంటికి వాలంటీర్ వచ్చి రూ. 2,500 ఇస్తారు. పంట నష్టంపై కూడా ఏ ఒక్కరూ బాధపడనవసరం లేదు. స్వర్ణముఖిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడతాం. వారంలో అందరికీ సాయం చేస్తాను. నష్టపోయిన ప్రతీ రైతును ఆందుకుంటాం. ఏ ఒక్కరికీ నష్టం జరగనివ్వం. నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందిస్తాం. రోడ్లను పునరుద్ధరించే కార్యక్రమాలు చేపడతాం. తుపాను బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామ ని అన్నారు.

**అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుంది :** ఈ ప్రాంతంలో కురిసిన వర్షాలు, జిల్లాలో మొత్తం యావరేజ్‌తో పోల్చుకుంటే కూడా అందులో సగం ఈ నాలుగైదు రోజుల్లోనే కురిశాయి. దాదాపు 40-60 సెంటీమీటర్ల వర్షం వచ్చిన పరిస్థితులు. మనందరికీ జరిగిన నష్టం, వచ్చిన కష్టం ఎవరైనా చెప్పడానికి కూడా సాధ్యపడనంత బాధ కలిగించే అంశాలే. దాదాపు ఈ ప్రాంతంలో 92 రిలీఫ్ క్యాంపులను పెట్టాం. 8,364 మందిని రిలీఫ్ క్యాంపులకు షిఫ్ట్ చేయడం జరిగింది. దాదాపు 60 వేల మందికి పైచిలుకు, వారికి రేషన్ బియ్యం 25 కేజీలు, కందిపప్పు, పామాయిల్ లీటరు, కేజీ ఆనియన్లు, బంగాళాదుంపలు ఇవన్నీ ఇవ్వడం జరిగింది. ఏ రాష్ట్రంలో లేని వ్యవస్థ మన రాష్ట్రంలో ఒకటి ఉంది. అది వాలంటీర్ వ్యవస్థ, సచివాలయం వ్యవస్థ. ఈ వ్యవస్థ వల్ల ఎవరికి ఎక్కడ ఏ నష్టం జరిగినా ఎవరూ కంగారు పడాల్సిన పని లేదు. అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రతి ఒక్కరికీ భరోసా ఇస్తూ చెబుతున్నా. ఏ ఒక్కరికీ నష్టం జరగదు. నాకు నష్టం జరిగినా ఎదుటివాడికి వచ్చింది, నాకు రాలేదని అనుకోవాల్సిన పని లేదు. ప్రతి ఒక్కరికీ మంచి జరిగించే కార్యక్రమం జరుగుతుంది. డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.

ప్రతి ఒక్కరికీ జరగాల్సినమంచి జరుగుతుంది : 62 వేల కుటుంబాలకు రేషన్ డిస్ట్రిబ్యూషన్ కిట్లు పంపిణీ చేస్తున్నాం. ప్రతి ఇంటికీ రూ.2,500 డబ్బులు ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది. దాని వల్ల మీ ఇళ్లలో నీళ్లు వచ్చిన వారికి, సామాన్లకు నష్టం జరిగిన వారికి, ఇబ్బందులు పడిన పరిస్థితుల్లో ఈ డబ్బుతో కాస్తో కూస్తో ఉపశమనం కలుగుతుంది. ఈరోజు మొదలు పెడితే మరో నాలుగు రోజుల్లో ప్రతి ఇంటికీ వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది వచ్చి ప్రతి ఇంట్లోనూ రూ.2,500 డబ్బులిచ్చే కార్యక్రమాలు చేసుకుంటూ పోతారు. పంట నష్టపోయిన పరిస్థితుల్లో ఏ ఒక్కరు ఉన్నా భయపడాల్సిన, బాధపడాల్సిన అవసరం లేదు. ఈ జిల్లాల్లో స్టాండింగ్ క్రాప్ లేదు కాబట్టి కాస్తో కూస్తో ఉపశమనం. ఎవరెవరు పంట వేశారో, నష్టపోయారో 80 శాతం సబ్సిడీతో సీడ్ ఇచ్చే కార్యక్రమం చేస్తాం. నాలుగైదు రోజుల్లో అన్నీ దగ్గరుండి కలెక్టర్లు పూర్తి చేశారు. ఈరోజు నుంచి వారం పట్టొచ్చు. ప్రతి ఒక్కరికీ జరగాల్సినమంచి జరుగుతుంది. కరెంటు చాలా ఫాస్ట్‌గా రీస్టోర్ చేశారు. యంత్రాంగం అంతా ఇక్కడే పని చేస్తున్నారు. రెట్టించిన వేగంతో పని చేస్తున్నారు. టీమ్స్ ను మొబిలైజ్ చేస్తున్నారు. చాలా ప్రాంతాల్లో కరెంటు రీస్టోర్ అయ్యింది. కొన్ని కాలనీల్లో రీస్టోర్ కాని పరిస్థితి ఉంటే అవన్నీ డీటెయిల్స్ తీసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కలెక్టర్లు వాలంటీర్ల ద్వారా రీస్టోర్ అయ్యిందా అనే డీటెయిల్స్ తీసుకొని ప్రతి ఒక్కరికీ ఆ సమస్య లేకుండా చేస్తారు. అన్ని రకాలుగా ఈ ప్రభుత్వం మీకు తోడుగా ఉంటుందని మరోసారి మీకు తెలియజేస్తున్నా. ఇక్కడికి రాకముందు స్వర్ణముఖిలో జరిగిన బ్రీచ్ కారణంగా ఎలాంటి నష్టం జరిగిందో చూశాను. దానికి పర్మినెంట్ సొల్యూషన్ వెతకాలని చెప్పాను. హైలెవల్ బ్రిడ్జి కడితే బాగుంటుందని చెప్పారు. దాని కోసం రూ.30 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు.

**హైలెవల్ బ్రిడ్జిని శాంక్షన్ చేస్తున్నా :** జిల్లాలో 110 ట్యాంకులు ఉంటే కొన్ని చోట్ల బ్రీచ్ అయ్యాయి. రోడ్లు రిపేర్ చేసే కార్యక్రమాలు, టెంపరరీ పనులన్నీ మొదలు పెట్టి పునరుద్ధరణకు శ్రీకారం చుడతాం. రోడ్లు, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్అండ్‌బీ రోడ్లు, చిన్న చిన్న ట్యాంకుల రిపేరీ కోసం రూ.32 కోట్ల ప్రపోజల్స్ వచ్చాయి. యుద్ధ ప్రాతిపదికన మొదలు పెట్టించే కార్యక్రమాలు జరుగుతాయి. ఈ ప్రభుత్వం మీది అన్నది గుర్తు పెట్టుకోండి. ఈ ప్రభుత్వంలో ఏ ఒక్కరికైనా మంచే జరుగుతుంది తప్ప.. చెడు అనేది ఎప్పుడూ జరగదు. ఏ చిన్న సమస్య అయినా, వాళ్లకు రావాల్సింది రాని పరిస్థితి ఎక్కడైనా ఎవరికైనా ఉందంటే జగనన్నకు చెబుదాం 1902కు ఫోన్ కొట్టండి. నా ఆఫీస్‌కే ఫోన్ వస్తుంది. అందరికీ అందించే కార్యక్రమం కలెక్టర్ బాధ్యతలు తీసుకుంటారు. ఆయన ఆధ్వర్యంలో జరుగుతుంది. నాలుగైదు రోజుల్లో అన్నీ పూర్తి చేసి కలెక్టర్ దగ్గర నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటా. మీ అందరికీ మంచి జరగాలని మనసారా కోరుకుంటూ మిగిలిన ప్రాంతాలకు వెళ్లే కార్యక్రమం చేస్తానని హామీ ఇచ్చారు.

కోట మండలం విద్యానగర్ కు చేరుకున్న సీఎంకు అక్కడి సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు, విద్యానగర్ హెలీప్యాడ్ నుంచి నేరుగా బాలిరెడ్డిపాళెం-గంగన్నపాళెం మధ్యలో స్వర్ణముఖి నదికి గండిపడిన ప్రాంతాలను పరిశీలించారు, నష్టపోయిన పంటలను పరిశీలించారు, రైతుల ఆవేదనను స్వయంగా విని చలించిపోయారు, అక్కడి నుంచి బాలిరెడ్డిపాళెం చేరుకుని తుపాను బాధితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. అందరితో మాట్లాడి వారి సమస్యలు విన్న అనంతరం హెలీప్యాడ్ కు వెళుతూ కూడా మార్గమధ్యంలో పంట నష్టాన్ని పరిశీలించారు. నష్టపోయిన అన్నదాతలకు ఓదార్పునిచ్చారు. అనంతరం సీఎం జగన్ ఈ ప్రాంతంలో కురిసిన వర్షాలు, జిల్లాలో మొత్తం యావరేజ్తో పోల్చుకుంటే కూడా అందులో సగం ఈ నాలుగైదు రోజుల్లోనే కురిశాయి. దాదాపు 40-60 సెంటీమీటర్ల వర్షం వచ్చిన పరిస్థితులు. మనందరికీ జరిగిన నష్టం, వచ్చిన కష్టం ఎవరైనా చెప్పడానికి కూడా సాధ్యపడనంత బాధ కలిగించే అంశాలే. దాదాపు ఈ ప్రాంతంలో 92 రిలీఫ్ క్యాంపులను పెట్టాం. 8,364 మందిని రిలీఫ్ క్యాంపులకు షిఫ్ట్ చేయడం జరిగింది.

## టిడ్కో గృహాలపై అసత్య ప్రచారం



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : టిడ్కో గృహాలపై ఎల్లో మీడియా పదేపదే అసత్యాలను ప్రసారం చేస్తుందని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మండిపడ్డారు. గత ప్రభుత్వం గాలికి వదిలేసిన గృహాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అన్ని మౌలిక వసతులతో లబ్దిదారులకు అందిస్తున్న విషయం ప్రజలందరూ హర్షిస్తున్నారని ఆయన ఒక ప్రకటనలో అన్నారు. మంగళగిరి తాడేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నవులూరు టిడ్కో గృహసముదాయ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలను లాక్ చేస్తున్నారని, వడ్డీలు చెల్లించాలని ఇబ్బంది పెడుతున్నారని , డ్వాక్రా ఋణము నుండి టిడ్కో గృహములకు కట్టవలసిన మొత్తమును బ్యాంకు వారు తీసుకున్నారని, ఎలాంటి సౌకర్యములు కల్పించలేదని, టిడ్కో గృహముల ప్రక్కన మురుగు నీరు నిల్వ ఉంటుందని, తాగు నీరు సరిగా సరఫరా చేయడం లేదని ఇటీవల కొన్ని టెలివిజన్ ఛానెల్లలో ప్రసారం చేయటాన్ని ఆయన ఖండించారు. గుంటూరుజిల్లా మంగళగిరి తాడేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నవులూరు లో 672 టిడ్కో గృహములను అన్ని మౌలిక వసతులతో లబ్దిదారులకు జూన్ నెలలో అందచేయుట జరిగినదని, ప్రతి రోజు తాగు నీరు సరఫరా అయ్యేలా తగు చర్యలు తీసుకొనవలసినదిగా మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కమీషనర్ కు ఆదేశాలు ఇచ్చామన్నారు.

## రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : మిగ్జామ్ తుఫానుతో తీవ్రంగా నష్టపోయిన ఎన్టీఆర్ జిల్లా జూపూడి, ఇబ్రహీంపట్నం ప్రాంత పంట పొలాలను శుక్రవారం పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పరిశీలించారు. తీవ్రంగా నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుఫాను దెబ్బతో తాము ఎంతో నష్ట పోయామని ఆదుకోవాలని పీసీసీ అధ్యక్షునికి బాధిత రైతులు తమ బాధను తెలియజేసారు. వారికి భరోసా ఇచ్చిన గిడుగు రుద్రరాజు ప్రభుత్వం సాధ్యమైనత త్వరగా నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్రా కిరణ్, జనరల్ సెక్రెటరీ ఏసుదాసు తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు.

### క్షేత్ర స్థాయి నుంచీ సమన్వయంతో
## పని చేద్దాం, పాలనలోకి వద్దాం



విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ నాయకులు, పాలకుల వేధింపులతో సతమతమవ్వని వర్గమంటూ ఏదీ లేదు.. శాంతిభద్రతలు క్షీణించాయి.. యువతకు, మహిళలకు భరోసా లేదు. ప్రజల పక్షాన చేస్తున్న పోరాటాలు, కష్టంలో ఉన్నప్పుడు స్పందించిన విధానం కచ్చితంగా మనల్ని నిలబెట్టాయని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీతో సమన్వయం చేసుకొంటూ క్షేత్ర స్థాయిలో బలంగా పని చేయాల్సిన తరుణమిది అన్నారు. ఉన్న సమయం కేవలం మూడు నెలలు మాత్రమే. ఓటర్ల జాబితా పర్యవేక్షణ, కొత్త ఓటర్ల నమోదు నుంచి ఓటర్లను పోలింగ్ బూత్ వరకూ తీసుకువెళ్లడంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి అని తెలిపారు. విశాఖ నగర, విశాఖ రూరల్ జిల్లా నాయకులు, పి.ఏ.సి సభ్యులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, అసెంబ్లీ బాధ్యులు, వీర మహిళ ప్రాంతీయ సమన్వయకర్తలతో శుక్రవారం ఉదయం విశాఖపట్నంలో సమావేశం అయ్యారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ పార్టీ నేతలకు తదుపరి కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, మన యువత భవిష్యత్తు కోసం తీసుకున్న కీలక నిర్ణయానికి అందరి మద్దతు ఉంది. మన ఓటు శాతం ఎంతో పెరిగింది. ఒంటరిగా పోటీ చేస్తే మెరుగైన స్థానాలు దక్కించుకొంటాము. ప్రభుత్వంలోకి వచ్చి ప్రజాపక్షం వహించాలంటే పొత్తు ద్వారా అడుగులు వేయాల్సిందే. అందుకే తెలుగుదేశంతో పొత్తు పెట్టుకున్నాం. భాగస్వామ్య పక్షంతో గౌరవం ఇచ్చిపుచ్చుకుందాం. అలాగే ప్రజల కోసం పని చేయకుండా, ఎన్నికల సమయంలో పకడ్బందీగా వ్యూహాలు అనుసరించకుండా గెలిచేద్దామనుకోవడం సాధ్యం కాదు. ఎలక్షనీరింగ్ పై అందరూ ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. నాయకులు, జన సైనికులు, వీర మహిళలు కలసికట్టుగా పని చేద్దాం. పాలనలోకి వస్తున్నామన్నారు.

# మీకు తోడుగా నేనుంటా



- ప్రకృతి విపత్తుకు మానవ తప్పిదం తోడవటం వల్లే రైతులకు తీవ్ర నష్టం
- పంట కాలువల్లో పూడికలు తీయలేదు, రైతులకు గోనె సంచులు ఇవ్వలేదు
- నేను పర్యటనకు వస్తున్నానని తెలిసి జగన్ బయటకొచ్చాడు
- జగన్ అహంకారానికి మరో 3 నెలల్లో మూల్యం తప్పదు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన

గుంటూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : ప్రకృతి విపత్తుకు మానవ తప్పిదం తోడవటం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా రేవేంద్రపాడు, నందివెలుగు గ్రామాల్లో మిచౌంగ్ తుఫాన్ తో దెబ్బతిన్న పంటలను టీడీపీ నేతలతో కలిసి చంద్రబాబు పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి కష్టాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ తో రైతులు తీవ్రంగా నష్టపోయారు, కౌలు రైతుల్ని చూస్తుంటే మనసు తరుక్కుపోతోంది. చేతికి పంట వచ్చే సమయంలో నీళ్ల పాలైంది, ఈ ఏడాది కరువు వల్ల సగం మంది రైతులు పంటలు సాగు చేయలేదు. వేసిన వారు కష్టపడి పంట నిలబెట్టుకుంటే ఇప్పుడు ఈ తుఫాన్ మింగేసింది. వేసిన పంట నీళ్ల పాలైంది, నష్టపోయిన వారిలో ఎక్కువ మంది కౌలు రైతులే. ఎకరాకు రూ. 20 వేలు కౌలు, పెట్టుబడికి మరో రూ. 20 నుంచి రూ. 40 వేలు ఖర్చు చేశారు. మరో 15 రోజులుంటే పంట చేతికొచ్చేది కానీ తుఫాన్ తో పంట అంతా నీటి పాలైంది. ప్రకృతి విపత్తులు సాధారణంగా వస్తాయి, కానీ ఇందులో మానవ తప్పిదం కూడా కూడా ఉంది. తుఫాన్ వస్తుందని ముందస్తు సమాచారం ఉన్నా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదు. కనీసం గోనె సంచులు కూడా ఇవ్వలేదు. డ్రెయినేజీ వ్యవస్థకు నాలుగున్నరేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు, మురికి కాలువలు గాలికొదిలేశారు. ఈ నీరంతా పొలాల్లోకి వెళ్లి మునిగిపోయాయి. పంటలు మునిగి రైతులు అల్లాడుతుంటే ఇంతవరకు ప్రభుత్వ యంత్రాంగం రాలేదు. పసల్ భీమా మీలో ఒక్కరికైనా వచ్చిందా? ఖరీఫ్ కి జూలై 15 కి పసల్ భీమా ఫైనలైజ్ చేయాలి. పోర్టల్ లో చూస్తే కేవలం 16 మంది రైతులకే పసల్ భీమా ఉంది. ఇలాంటి సమయంలో ముఖ్యమంత్రి ప్రతిపక్షాల కంటే ముందే రైతుల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకోవాలి. కానీ నేను ఇవాళ పర్యటనకు వస్తున్నానని తెలిసి ఆయన నేడు చుట్టపు చూపుకోసం పర్యటనకు వెళ్లారు. తుఫాన్ బాపట్ల తీరంలో క్రాస్ అయితే జగన్ మాత్రం తిరుపతిలో తిరుగుతున్నాడు. 2014లో ఇన్ పుట్ సబ్సిడీ ఎకరాకు రూ. 10 వేలుంటే మేము రూ. 20 పెంచాము. ఐదేళ్లలో రైతులకు జగన్ రెడ్డి ఏం చేశారు? రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చారా? . 45 ఏళ్ల నుంచి ఏ తప్పు చేయలేదు, అలాంటి నన్ను అక్రమ కేసు పెట్టి జైల్లో పెట్టి వేధించారు. చేయని తప్పుకు ఎంతో క్షోభ అనుభవించాను. అధికారం ఉంది కదా విర్రవీగొద్దు, 3 నెలల తర్వాత మీ పరిస్థితి ఏంటో ఆలోచించండి. అహంకారంతో విర్రవీగిన తెలంగాణలో పరిస్థితి ఏమైందో చూడండి. రేపు మీ పరిస్థితి అంతే. ప్రభుత్వ వైఫల్యాల్ని ప్రశ్నించిన నాయకులు, ప్రజలపై అక్రమ కేసులు పెట్టి జైలులో వేస్తున్నారు. ఎక్కువ అప్పులున్న రైతులున్న రాష్ట్రాల్లో ఏపీ నెం. 1 స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే 2 స్థానంలో ఉంది. రైతులు ఎలా బ్రతకాలి, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలి. నష్టపోయినవారందకీ న్యాయం చేయాలి. మీకు జరిగిన అన్యాయంపై పోరాడుదాం, మీకు నేను అండగా ఉంటా...అందరం కలిసి పోరాడుదాం. ప్రభుత్వం స్పందించకపోతే మీకు పరిహారం ఇప్పించే బాధ్యత 3 నెలల తర్వాత మేమే తీసుకుంటామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. అంతకు ముందు రేవేంద్రపాడులో దెబ్బతిన్న పంటలను చంద్రబాబు పరిశీలించారు. తుఫాన్ తో తీవ్రంగా నష్టపోయామంటూ ఉరి తాడులు వేసుకుని చంద్రబాబు ఎదుట రైతులు వాపోయారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ చేతికొచ్చిన పంట మునిగిపోయి అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట ప్రభుత్వ వైఫల్యం వల్లే నీటి పాలైంది, తుఫాన్ వస్తుందని తెలిసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైంది. తుఫాన్ తర్వాత బాధితులను ఆదుకోవటంలోనూ విఫలమైంది. తుఫాన్ వచ్చి ఇన్ని రోజులైనా పంటనష్టం అంచనా వేయలేదంటే ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? రైతులంటే ముఖ్యమంత్రికి లెక్కలేదు పంటనష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేవరకు ప్రభుత్వాన్ని వదలిపెట్టమని చంద్రబాబు నాయుడు అన్నారు.



## ఆపదలో అండగా జనసేన ఉంటుంది



విశాఖపట్నం, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆపదలో అండగా నిలుస్తూ, కార్యకర్తలను సొంత కుటుంబంగా భావించే పార్టీ జనసేన అని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గారు అన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన ఉమ్మడి విశాఖకు చెందిన జనసేన క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పార్టీ తరపున ప్రమాద బీమా చెక్కులు అందించారు. ఒక్కొక్కరికీ రూ.5 లక్షల చొప్పున అందజేశారు. శుక్రవారం విశాఖపట్నంలో బాధిత కుటుంబాలను మనోహర్ పరామర్శించారు. ప్రమాద వివరాలను, కుటుంబ పరిస్థితి తెలుసుకుని వారికీ ధైర్యం చెప్పారు. పార్టీ తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తల కుటుంబాలతో మాట్లాడుతూ ఎంతో ఉన్నత ఆశయంతో జనసేన క్రియాశీలక కార్యకర్తలకు బీమా చేయించారని అన్నారు. ముందు చూపుతో ఆయన తీసుకున్న నిర్ణయం ఎన్నో కుటుంబాలకు దారి చూపుతోందన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన క్రియాశీల కార్యకర్తలు చామంతుల చంద్రరావు (అనకాపల్లి నియోజక వర్గం), ఉరిటి అప్పలరాజు (పెందుర్తి నియోజక వర్గం) , కలిగాట నాగేశ్వరరావు (ఎలమంచిలి నియోజక వర్గం) ఇటీవల వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారు. వారి కుటుంబాలకు మనోహర్ పరిహారం చెక్కులు అందించారు.

## 10న ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ప్రధమ మహాసభ



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ జెఏసి అమరావతి అనుబంధంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 10వ తేదీన విజయవాడ జింఖానా గ్రౌండ్స్, గాంధీనగర్ లో రాష్ట్రస్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రధమ మహాసభ జరుగుతుందని ఈ మహాసభకు రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ విచ్చేసి ఐక్యత చూపుతూ జయప్రదం చేయాలని ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, రాష్ట్రప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదర రావు, పిలుపునిచ్చారు. మహాసభ విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం రెవెన్యూ భవన్లో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఛైర్మన్ కే సుమన్, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. మీడియాను ఉద్దేశించి ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఏకం చేసి ఒక సంఘంగా ఏర్పాటు చేయాలని ఏపీ జెఏసి అమరావతి అనుబంధంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ వారు 26 జిల్లాల్లో జిల్లా కమిటీలను పూర్తిచేసి డిసెంబర్ 10వ తేదీన రాష్ట్ర కమిటీ ఎన్నికతో పాటు అదే రోజు రాష్ట్ర స్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రధమ మహాసభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీం విచారణ జనవరి 19కి వాయిదా

- స్కిల్ కేసులో చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్
- రద్దు చేయాలని సుప్రీం కోర్టులో ఏపీ సీఐడీ పిటిషన్
- ఈ కేసు వ్యవహారం 17ఏ అంశంతో ముడిపడి ఉందన్న చంద్రబాబు న్యాయవాది



న్యూఢిల్లీ : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగు దేశం పార్టీ (టీడీపీ) అధినేత నారా చంద్రబాబు నాయుడు బెయిల్ రద్దు చేయాలనే అభ్యర్థనతో ఆంధ్ర ప్రదేశ్ సీఐడీ సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన సంగతి విదితమే. ఆ పిటిషన్‌పై శుక్రవారం విచారణ కొనసాగించిన సుప్రీం కోర్టు తదుపరి విచారణను జనవరి 19కి వాయిదా వేసింది. శుక్రవారం విచారణలో చంద్రబాబు తరఫున సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే వాదనలు వినిపించారు. తాము కౌంటర్ దాఖలుకు సిద్ధంగానే ఉన్నామని సాల్వే తెలిపారు. ఈ కేసు వ్యవహారం 17ఏ తీర్పుతో ముడిపడి ఉందన్న విషయాన్ని సాల్వే ప్రస్తావించారు. చంద్రబాబుకు ధర్మాసనం గతంలో నోటీసులు ఇచ్చినా ఇంకా కౌంటర్ వేయలేదని సీఐడీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాదనలు ముగిసిన అనంతరం సుప్రీం కోర్టు ధర్మాసనం స్పందిస్తూ, దీనిపై విచారణను జనవరి మూడవ వారంలో చేపడతామని తెలిపింది. దానితో, తేదీ ఖరారు చేయాలని చంద్రబాబు తరఫు న్యాయవాది హరీశ్ సాల్వే కోర్టుకు విన్నవించారు. సాల్వే విజ్ఞప్తితో విచారణను జనవరి 19కి వాయిదా వేస్తున్నట్లు సుప్రీం కోర్టు తెలియజేసింది.

### విజయవాడ పశ్చిమ నియోజవర్గంలో
## టీడీపీ చేరిన ముస్లిం సోదరులు

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ఎమ్మెల్యే జలీన్ ఖాన్ ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన పలువురు ముస్లిం మైనార్టీ వర్గ స్థానిక నేతలు శుక్రవారం ఉదయం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. ఉండవల్లిలోని తన నివాసంలో వారికి పార్టీ కండువాలు కప్పి చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
శనివారం | 9 డిసెంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 48
| పేజీలు 10+12 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం బహుళ ఏకాదశి తె.4.10, హస్త ఉ 7.20 వర్జ్యం. మ.3.58 నుంచి 5.42 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.37 నుంచి 9.21 వరకు తిరిగి మ 12.18 నుంచి 1.02 వరకు

# నేడే అసెంబ్లీ సమావేశం



## ఎమ్మెల్యేలతో ప్రమాణస్వీకారం చేసిన తర్వాత స్పీకర్, డిప్యూటీ స్పీకర్ల ఎన్నిక

- అనంతరం విపక్ష నేత, ఉపనేత, ప్రభుత్వ విప్‌ల ఎంపిక ప్రక్రియ పూర్తి
- ఆస్పత్రిలో చేరికతో కేసీఆర్ గైర్హాజరు
- విపక్ష నేతగా కెసిఆర్‌ను ఎన్నుకునే ఛాన్స్
- మంత్రి పదవి అడిగితే స్పీకర్‌కు ఎంపిక చేసిన హైకమాండ్

తెలంగాణ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ తాజాగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం తెలంగాణ అసెంబ్లీ తొలిసారి సమావేశం కాబోతోంది. ఈ నెల తొమ్మిదో తేదీన ఉదయం జరిగే అసెంబ్లీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు అంతా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ ప్రత్యేక అసెంబ్లీ భేటీకి ప్రొటెం స్పీకర్ గా ఎంఐఎం సీనియర్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ వ్యవహరించబోతున్నారు. తెలంగాణ అసెంబ్లీలో మొత్తం 119 సీట్లు ఉన్నాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 64 స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ 39 సీట్లలో గెలిచింది. బీజేపీ 8 సీట్లలోనూ, ఎంఐఎం 7 సీట్లలోనూ, సీపీఐ ఒక సీటులోనూ గెలిచాయి. ఈ నేపథ్యంలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం వీరు ప్రమాణస్వీకారం చేసిన తర్వాత స్పీకర్, డిప్యూటీ స్పీకర్ల ఎన్నిక ఉంటుంది. అనంతరం విపక్ష నేత, ఉపనేత, ప్రభుత్వ విప్ ల ఎంపిక తంతు పూర్తి చేస్తారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల్లో మాజీ సీఎం కేసీఆర్ ప్రస్తుతం కాలు విరగడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాబట్టి అసెంబ్లీ భేటీకి గైర్హాజరు అవుతారు. మిగతా ఎమ్మెల్యేలంతా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు.

5లో

6లో



### అక్బరుద్దీన్ ప్రొటెం స్పీకర్‌గా ఉంటే నేను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసేది లేదు

- ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించనున్న ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ
- పూర్తిస్థాయి స్పీకర్ వచ్చాకే ప్రమాణ స్వీకారం చేస్తానన్న రాజాసింగ్
- 2018లోనూ మజ్లిస్ ఎమ్మెల్యే ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించినప్పుడు ఇదే వైఖరి

## రాష్ట్ర వ్యాప్తంగా మహాలక్ష్మి పథకం



- నేటి నుంచి పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లవచ్చు
- ప్రజా రవాణా వ్యవస్థలో చరిత్రాత్మక నిర్ణయం
- స్థానికత గుర్తింపు కార్డు చూపించి ప్రయాణించవచ్చు : ఆర్టీసీ ఎండీ

5లో

## ప్రభుత్వంలో కోదండరాంకు కీలక పదవి



- కోదండరామ్ అనుభవాన్ని ఉపయోగించుకుంటామని ఇప్పటికే ప్రకటించిన రేవంత్
- ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న టీజేఎస్
- ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న కోదండరాం

5లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# కేసీఆర్ పరిస్థితికి బాధపడ్డా



వివరాలు లోపలి పేజీల్లో

### త్వరగా కోలుకోవాలని ప్రధాని మోదీ ట్వీట్

- ఫామ్ హౌస్‌లో జారి పడ్డ కేసీఆర్
- యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సీఎం
- కేసీఆర్ గాయపడ్డారనే వార్తతో ఆందోళనకు గురయ్యానన్న చంద్రబాబు

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తుంటి ఎముక విరిగిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన యశోద ఆసుపత్రిలో ఉన్నారు. మరోవైపు ఆయన త్వరగా కోలుకోవాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. కేసీఆర్ గాయపడటంపై ప్రధాని మోదీ త్వరగా కోలుకోవాలని ట్వీట్ చేసారు. టీడీపీ అధినేత చంద్రబాబు, యువనేత నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. కేసీఆర్ గాయపడ్డారనే వార్త విని ఆందోళనకు గురయ్యానని చంద్రబాబు తెలిపారు. త్వరగా, సంపూర్ణంగా ఆయన కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు. గాయం నుంచి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

## అంతా ఇంతే!




బీజేపీ సభ్యుల్లాగే సభకు బీఆర్ఎస్ వాళ్లూ డుమ్మా కొడతారేమో

# 3 రాష్ట్రాల సీఎంల ఎంపికకు బీజేపీ కసరత్తు

## మధ్య ప్రదేశ్ పరిశీలకుల్లో కే లక్ష్మణ్‌కు స్థానం

- సీఎం పదవికి ఎక్కువ మంది పోటీ
- ప్రతి రాష్ట్రానికి ముగ్గురు పరిశీలకుల నియామకం
- రాజస్థాన్ బృందంలో రాజ్‌నాథ్ సింగ్

మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో బంపర్ మెజారిటీతో గెలిచిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆ రాష్ట్రాల్లో ముఖ్యమంత్రుల ఎంపికకు కసరత్తు ముమ్మరం చేసింది. సీఎంల ఎంపిక కోసం ప్రత్యేకంగా ఒక్కో రాష్ట్రానికి ముగ్గురు చొప్పున పరిశీలకులను నియమించింది. రాజస్థాన్‌కు, మధ్య ప్రదేశ్‌కు ఛతీస్‌గఢ్‌కు ముగ్గురు చొప్పున మంత్రులు, సీఎంతో కూడిన పరిశీలన బృందాన్ని నియమించింది. మూడు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి పదవి కోసం ఎక్కువ మంది పోటీ పడుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



6లో

## ప్రధాని మోడీని ఎవరూ భయపెట్టలేరు

- రష్యా అధ్యక్షుడు పుతిన్
- ప్రజా ప్రయోజనాల కోసం మోడీ కఠిన నిర్ణయాలకు వెనుకాడరన్న పుతిన్
- మోడీ శైలి తననూ ఒక్కోసారి ఆశ్చర్యపరుస్తుందని వ్యాఖ్య
- జాతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవలసిందని మోడీని ఎవరూ ఒత్తిడి చేయలేరని వ్యాఖ్య



6లో

చేప నీళ్లు తాగడము,ప్రభుత్వ ఉద్యోగి లంచం తీసుకోవడం చూడలేము అ న్నారు పూర్వ కాలము లో చాణుక్యుడు.అవినీతి అవినీతిని ప్రసవించుతుంది.శిక్ష మినహాహింపు సంస్కృఎతి ని పెంచుతుంది అవినీతి ,అవినీతి. లంచం, లంచం. చేతులు తడపందే ప్రభుత్వ కార్యాలయాల్లో పని అయ్యే పరిస్థితులు లేవు. అనువు అనువునా అవినీతి విశ్వవ్యాప్తం అయినది.అవినీతి ,అధికారం నానానికి రెండు ముఖాలుగా మారిపోయినాయి.ప్రతి సంవత్సరం డిసెంబర్ 9 న అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం జరపాలని యు.న్.ఓ సూచించింది.యూరప్ లోని కొన్ని దేశాల్లో అవినీతి తక్కువ స్తాయిలో వుండగా,ఆఫ్రికన్ దేశాలలో అవినీతి తారాస్తాయి కి చేరినధి.అవినీతి ని అంతం చేయాల్సిన చర్యల మీద యు.యన్.ఓ చారిత్రక పత్రమును డిసెంబరు 9 న రూపొందించ చడం జరిగింది.మన దేశంలో ఎయిడ్స్ మహమ్మారి కన్నా అవినీతి మహమ్మారి వేగంగా విస్తరించింది.దక్షిణ ఆసియా దేశాలలో నే కాక యావత్ దేశాలలోను అవినీతి బాగ ప్రబలిన దేశాలలో భారత్ ఒకటిగా నిలిచింది.ట్రాన్స్ పరెన్సీ ఇంటర్నేషనల్ అధ్యయనం ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల లో పనుల నిమిత్తం 75 శాతం ప్రజానీకం లంచాలు చెల్లించుకోవాల్సిన అవసరం ఏర్పడుతుందనీ తెలుస్తుంది. ఇటీవల విడుదల చేసిన సర్వే ప్రకారం.మన దేశం

## అవినీతి కి వ్యతిరేకంగా ఉద్యమించుదాం

అవినీతిలో 84 వ స్థానం.లంచం ఇవ్వడం,తీసుకోవడం కూడా చట్ట రీత్యా నేరమే.ప్రభుత్వ ఉద్యోగులు అవినీతి కి పాల్పడి నవుడు ప్రజాదనమును అపహరించినవుడు ఉద్యోగం నుండి తొలగించడం సరి అయిన శిక్ష అని భారత సర్వోన్నత న్యాయ స్థానం కూడా పేర్కొంది.ప్రపంచము లో ని 176 దేశముల అవినీతి తో పోలిస్తే భారత్ రేటింగ్ 84 వ స్థానం లో వుంది.గత సంవత్సరం మన స్థాయి 92.పక్కన గల శ్రీలంక దేశ అవినీతి 79 వ స్థానం,రష్య 80 వ స్థానం,డెన్మార్క్ అధికముగ 90 వ స్థానం లో వుంది.అఫ్ఘానిస్తాన్, ఇరాన్,నేపాల్,పాకిస్థాన్,బంగ్లాదేశ్ దేశములు భారత్ కన్న ఎక్కవ స్థాయిలో వున్నాయి.మన దేశంలో అవినీతి ఎక్కువగా పెరిగి పోయింది. టెండర్ల లో గోల్ మాల్ వల్ల అవినీతి అధికంగా జరుగుతుంది అని తెలుస్తుంది.కొంత మంది కాంట్రాక్టరులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం జరుగుతుందని,చేపట్టిన పనుల లో నాణ్యత లోపించడం,పాలకులు,అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు అప్పగించడం సాధారణంగా మారిపోయింది.తాజాగా లక్షల కోట్లతో నిర్మించిన భూపాల్ పల్లి జిల్లా లోని కాళేశ్వరం ప్రాజెక్ట్ పిల్లర్ కుంగడం కూడా నాణ్యత లేక పోవడమే అని చర్చ జోరుగా సాగుతోంది.కోట్ల రూపాయలు పెట్టీ నిర్మాణం చేసిన రోడ్స్,ఆన కట్టలు, భవనాలు త్వరగా పాడై పోవడం,అలాగే రవాణా రంగం, ఆదాయవు పన్ను శాఖ,రెవెన్యూ,సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయము, పోలీస్,గనులలో , అవినీతి తార స్థాయికి చేరింది అని సర్వేలు చెబుతున్నాయి. అభివృద్ధి అవినీతిని కబలిస్థుంధి.ఇటీవల అవినీతి నిరోధక శాఖ అధికారులు వరుస దాడులు చేసి అవినీతి చేపల్ని వల వేసి పట్టుకుంటున్న అధికారులలో మార్పు రావడం లేదు.గతం లో కీసర తహసీల్దార్ నాగరాజు అవినీతి ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృఎష్టించింది.రాష్ట్రం లో జ్వాల అవినీతి వ్యతిరేక సంస్థ,యూత్ ఫర్ ఆంటీ కరప్ష న్,సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక,లోక్ సత్తా,ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్, లాంటివి అవినీతి కి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నాయి.అవినీతి నిరోధక శాఖ వారు కూడా ప్రజలకు అవగాహన కల్పించడంలో ముందు వున్నారు.ప్రజలలో ప్రశ్నించే హక్కు,అధికారులలో జవాబుదారీ తనం పెరిగినప్పుడె అవినీతి తగ్గుతుం ది.లంచం ఇవ్వడం,తీసుకోవడం నేరమే అనే భావన అందరిలో కలగాలి.అవినీతి లేని సమాజం ని నిర్మించడం మన హక్కు.అవినీతి అంతం మన పంతం కావాలి.అవినీతి అధికారుల ను శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించాలి.ప్రతి గ్రామా,గ్రామా న ,పట్టణాలలొ అవినీతి నిరోధక శాఖ అధికారుల ఫోన్ నంబరులను గోడ లమీద రాయించాలి.టోల్ ఫ్రీ నంబరు 1064 గురించి విస్తృతం గా ప్రచారం చేయాలి.రాష్ట్రం లో కొలువు తీరిన కొత్త ప్రభుత్వం అవినీతి లేని పరిపాలన కొనసాగించాలి

# మంత్రివర్గంలో మైనార్టీలు అవసరం లేదా?

**● మైనార్టీ మంత్రి లేకుండా కొలువు దీరిన సర్కారు ఇదొక్కటే ● రెండో దశ విస్తరణలో అయినా అవకాశాలు అందేనా? ● ఆరుగురికి మాత్రమే అసెంబ్లీ ఎన్నికలలో పోటీకి ఛాన్సిచ్చిన కాంగ్రెస్ ● స్వల్ప ఓట్ల తేడాతో పదవి అందుకోలేక పోయిన అభ్యర్థులు ● మండలికి పంపి మంత్రిని చేసేందుకు అవకాశాలు**

–ఫిరోజ్ ఖాన్, సీనియర్
9640466464

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర రెండో సీఎం గా అనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. మరో 11 మంది మంత్రులు సైతం బాధ్యతలు తీసుకున్నారు. అయితే వీరిలో ఒక్క ముస్లిం కూడా లేకపోవడం గమనార్హం. మరోవైపు అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల్లో ఒక్క ముస్లిం ఎమ్మెల్యే లేకపోవడం రాష్ట్ర చరిత్రలోనే ఇది మొదటిసారి. కాగా, ముస్లింలకు మంత్రివర్గంలోకి తీసుకొని న్యాయం చేయడానికి కాంగ్రెస్ వద్ద అనేక మార్గాలు ఉన్నాయి. ఒక్క సీనియర్ నైనా మంత్రివర్గంలోకి తీసుకొని.. ఆ తర్వాత ఎమ్మెల్సీగా ఎంపిక చేసుకోవాలనే డిమాండ్ మైనార్టీవర్గాల నుంచి వినిపిస్తున్నది.

కాంగ్రెస్ పార్టీ తరవున 64 మంది ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. బీఆర్ఎస్ నుంచి 39 మంది, బీజేపీ 8, ఎంఐఎం ఏడుగురు, సీపీఐ నుంచి ఒకరు అసెంబ్లీలో అడుగు పెట్టనున్నారు. అయితే వీరిలో ఎంఐఎం మినహా వేరే ఏ ఇతర పార్టీ నుంచి ఒక్క ముస్లిం ఎమ్మెల్యే కూడా లేకపోవడం గమనార్హం. ఎంఐఎం పార్టీ నేరుగా ప్రభుత్వంలో చేరిన సందర్భం ఇప్పటికీ లేదు. మరోవైపు ఎన్నికల్లో బీఆర్ఎస్ కు బహిరంగంగా మద్దతు తెలిపిన ఆ పార్టీని కాంగ్రెస్ అక్కున చేర్చుకునే పరిస్థితి లేదు. దీంతో మైనార్టీలకు ఈ సారి మంత్రివర్గంలో చాన్స్ ఎలా అనే చర్చ మొదలైంది.

కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ఆరు స్థానాలను ముస్లింలకు కేటాయించింది. నిజామాబాద్ అర్బన్ నుంచి మహమ్మద్ షబ్బీర్ అలీ, జూబ్లీహిల్స్ నుంచి మహమ్మద్ అజారుద్దీన్, నాంపల్లి నుంచి ఫిరోజ్ ఖాన్, మలక్ పేట్ నుంచి షేక్ అక్బర్, చార్మినార్ నుంచి ముజీబ్ షరీఫ్, కార్వాన్ నుంచి ఉస్మాన్ అల్ హాజ్రీ పోటీ చేశారు. అయితే కార్వాన్, చార్మినార్, మలక్ పేట్ లో ఎంఐఎం డామినేషన్ ఉన్నందున.. అక్కడ గెలువుపై ఎవరికీ ఆశలు లేవు. వీరిని ప్రజలు డమ్మీ అభ్యర్థులుగానే భావించారు. అక్కడ ఎంఐఎం గెలిచింది. మరోవైపు జూబ్లీహిల్స్ లో కూడా ఎంఐఎం తన అభ్యర్థిని నిలబెట్టడంతో అక్కడ అజారుద్దీన్ ఓడిపోయారు. అక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపినాథ్ విజయం సాధించారు. నాంపల్లి నుంచి ఫిరోజ్ ఖాన్ టఫ్ ఫైట్ ఇచ్చినా.. ఎంఐఎం అభ్యర్థి మాజిద్ హుస్సేన్ చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిని చవి చూశారు. మహమ్మద్ షబ్బీర్ అలీ నియోజకవర్గం చేంజ్ చేయడంతో ఆయన ఓడిపోయారనే చర్చ జరుగుతున్నది. ఆయన కామారెడ్డి నుంచి గతంలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే ఈసారి అక్కడి నుంచి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పోటీ చేయడంతో.. టీపీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ రెడ్డి సైతం అక్కడి నుంచి బరిలోకి దిగారు. అక్కడ బీజేపీ విజయం సాధించింది. షబ్బీర్ అలీకి నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసే అవకాశం కల్పించగా, ఆయన ఓడిపోయారు.

తెలంగాణలో సీఎంతో కలిపి మొత్తం 18 మంతి మంత్రులుగా ఉండే అవకాశమున్నది. కేసీఆర్ కేబినెట్ లో 17 మంది మంత్రులు ఉన్నారు. ఈటలను తొలగించిన తర్వాత చాలా కాలంపాటు ఒక మంత్రి పదవిని ఖాళీగా



ఉంచిన కేసీఆర్... ఎన్నికల సమయంలో దాన్ని పట్నం మహేందర్ తో భర్తీ చేశారు. అయితే ప్రస్తుతం సీఎం రేవంత్ తోపాటు మరో 11 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. అంటే మరో ఆరుగురికి మంత్రి పదవి ఇచ్చే అవకాశముంది. దీంతో రెండో దశ మంత్రి వర్గ విస్తరణ సమయంలో కనీసం ఒక ముస్లింకైనా మంత్రి పదవి కేటాయించాలనే డిమాండ్ వినిపిస్తున్నది. దీంట్లో ముఖ్యంగా కామారెడ్డి నుంచి రేవంత్ రెడ్డి పోటీ చేయడంతో నియోజకవర్గం మారి ఓడిపోయిన షబ్బీర్ అలీకి అవకాశం కల్పిస్తే బాగుంటుంది. మహమ్మద్ అజారుద్దీన్, ఫిరోజ్ ఖాన్ లలో ఒకరికి అవకాశమిచ్చినా సరిపోతుంది. అప్పుడే ప్రమాణస్వీకారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన ట్వీట్ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరింది. బానిస సంకెళ్లు బద్దలయ్యాయి. ఇక తెలంగాణ స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటుంది. సామాజిక న్యాయం, సమాన అభివృఎద్ధితో తెలంగాణ ఉజ్వలంగా వెలుగొందుతుంది నిజమవుతుంది. కానీ మంత్రివర్గంలో మైనార్టీలు లేకపోవడమంటే.. తెలంగాణలో సామాజిక న్యాయం పూర్తి కానట్లే.

# పాలస్తీనా పౌరులు యేం పాపం చేశారు?

**● కాస్త విరామం తరువాత పాలస్తీనాలో బాంబుల మోతలు ● సమితి విచారం వ్యక్తం చేస్తున్నా వెనక్కి తగ్గని ఇజ్రాయిల్ ● హమాస్ ని అంతం చేయడమే లక్ష్యమని ప్రకటన ● గాజాలో బాంబులు తప్ప ఆహారం దొరకని వైనం ● రఫానగరంలో కనిపించని ఆశ్రయాలు**

జనక మోహన రావు దుంగ
8247045230

హమాస్ దాడుల తరువాత ఇజ్రాయిల్ పాలస్తీనాలో ఉన్న హమాస్ని అంతం చేయాలని బహిరంగ యుద్ధాన్ని ప్రకటించిన తరువాత హమాస్ను అంతం చేసిందో లేదో తెలియదు గాని ఈ పరిస్థితుల్లో పాలస్తీనాలోని పాపం పుణ్యం ఎరుగని పెద్దలు, ఏమి జరుగుతుందో తెలియని పసివాల్లు బలై పోతున్నారు. గాజాలో హమాస్ చేతిలో ఉన్న 240 మంది బందీలలో కొంత మందిని పాలస్తీనా ఖైదీల కోసం మార్చుకున్న శత్రుత్వానికి వారం రోజుల విరావ ౨నంతరం గాజా మరల బాంబుల మోతతో దద్దరిల్లి పోతుంది. పోరాటంలో విరామం ముగిసినప్పటి నుండి గాజాకు ఉత్తరాన ఉన్న ప్రాంతాలకు దక్షిణం నుండి ప్రవేశం లేదు. మళ్లీ పోరాటం ప్రారంభమైనప్పుడు యు.యన్ సెక్రటరీ జనరల్ తన తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు.

ఖాన్ యూనిస్లో జరిగిన పోరాటం గత కొన్ని రోజులుగా పదివేల మంది ప్రజలను రఫాకు పారిపోయేలా చేసింది. ఖాన్ యూనిస్ నగరంలో నాలుగింట ఒక వంతు ఉన్న ప్రాంతం ఇజ్రాయెల్ సైన్యం తక్షణ తరలింపు కోసం నియమించబడింది. రఫా నగరంలో ఆశ్రయాలునతగినన్ని లేవు. కొత్తగా వచ్చిన వారు నగరం అంతటా వీధుల్లో మరియు ఖాళీ ప్రదేశాల్లో స్థిరపడ్డారు. పాలస్తీనా శరణార్థుల కోసం యు .యన్ ఏజెన్సీ నిర్వహించే యుయన్ఆర్డబ్ల్యు మరియు తూర్పు ఖాన్ యూనిస్ గవర్నరేట్లో షెల్టర్లుగా పనిచేస్తున్న ఐదు పాఠశాలలు ఇజ్రాయెల్ మిలిటరీ ఆదేశాలను అనుసరించి ఖాళీ చేయబడ్డాయి. యుయన్ఆర్డబ్ల్యు స్థానభ్రంశం చెందిన వారికి గుడారాలతో మద్దతు ఇస్తోంది. డబ్ల్యు ఎఫ్ పి వేడి భోజనాన్ని పంపిణీ చేస్తోంది. యు యన్ ఏజెన్సీ స్ట్రిప్ అంతటా విపత్తు ఆకలి సంక్షోభం అని పేర్కొంది. 80 సహాయ ట్రక్కులు మరియు 69,000 లీటర్ల ఇంధనం రఫా ద్వారా గాజాలోకి ప్రవేశించాయి. మానవతావాద విరామం సమయంలో ప్రవేశించిన రోజువారీ సగటు 170 ట్రక్కులు మరియు 110,000 లీటర్ల ఇంధనం కంటే ఇప్పుడు చాలా తక్కువ నిల్వలు ఉన్నాయి. ఇజ్రాయెల్లో హమాస్ యొక్క ఉగ్రదాడులు గాజాలో భారీ ఇజ్రాయెల్ సైనిక ప్రతీకార చర్యను ప్రేరేపించిన రెండు నెలల నుండి యుద్ధంలో దెబ్బతిన్న ఎన్క్లేవ్లో పరిస్థితి దారుణంగా మారుతోంది. శత్రుత్వాలతో అర్థవంతమైన మానవతా ప్రయత్నాలను దాదావు అసాధ్యం అని యు యన్ మానవతావాదులు హెచ్చరిస్తున్నారు. ఒక సంయుక్త ప్రకటనలో యు యన్ ఏజెన్సీలు మరియు వారి భాగస్వాములతో సహా 27 సహాయ సంస్థలు గాజాలో పరిస్థితులు అత్యంత చెత్తగా ఉన్నాయి అని నొక్కిచెప్పి పోరాటాన్ని తక్షణం ఆపాలని పిలువునిచ్చాయి. న్యూయార్క్లో భద్రతా మండలి పాలస్తీనా–ఇజ్రాయెల్ సంక్షోభంపై చర్చించడానికి అత్యవసర సమావేశం 08.07.23న స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని ప్రకటించింది. యు యన్ చీఫ్ ఆంటోనియో గుటెర్రెస్ బుధవారం 15 మంది సభ్యుల కౌన్సిల్కు అరుదైనదీ కానీ శక్తివంతమైన చాప్టర్ 99 సాధనం ఉపయోగించాలని మానవతా విపత్తును నివారించడానికి ఒత్తిడి చేయాలని మరియు పూర్తి మానవతావాద కాల్పుల విరమణ కోసం పిలువులో ఏకం కావాలని పిలువునిచ్చారు. అరబ్ గ్రూప్ ఆఫ్ నేషన్స్ మరియు ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ నుండి శాశ్వత ప్రతినిధులు న్యూయార్క్లోని భద్రతా మండలి వెలుపల శుక్రవారం ఉదయం గాజాలో కాల్పుల విరమణ కోసం చర్య తీసుకోవాలని పిలువునిచ్చారు. గాజాలో బాంబులు తప్ప ఆహారం లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.

గురువారం ఇజ్రాయెల్ దళాలు దక్షిణ గాజా పట్టణం ఖాన్ యూనిస్లోకి ప్రవేశించినట్లు నివేదించబడింది. అక్కడ వందల వేల మంది స్థానభ్రంశం చెందిన ప్రజలు ఆశ్రయం పొందారు. స్ట్రిప్ మీదుగా తీవ్రమైన ఇజ్రాయెల్ బాంబు దాడులు మరియు ఇజ్రాయెల్లోకి పాలస్తీనా సాయుధ సమూహాలచే రాకెట్ కాల్పులు గత రెండు రోజులుగా కొనసాగుతున్నాయని మానవతా వ్యవహారాల సమన్వయ కార్యాలయం తెలిపింది. మరియు బహుళ నివాస భవనాలలో బుధవారం 100 మందికి పైగా పౌరులు బాంబు దాడిలో మరణించినట్లు నివేదించబడింది. ఉత్తర గాజాలోని జబాలియా శరణార్థి శిబిరంలో దాదావు ఎవరికీ తగినంత ఆహారం లేదు. కొన్ని ప్రాంతాలలో, పది మందిలో తొమ్మిది మంది పగలు మరియు రాత్ర తినడానికి ఏమీ లేకుండా గడుపుతున్నారని ఆక్రమిత పాలస్తీనా భూభాగంలోని యు యన్ వరల్డ్ ఫుడ్



ప్రోగ్రామ్ ప్రతినిధి సమీర్ అబ్దెల్ జాబెర్ సోషల్ ప్లాట్ఫారమ్ ట్విట్టర్లో ( యక్స్) రాశారు. యు యన్ చిల్డ్రన్స్ ఫండ్ ప్రతినిధి జేమ్స్ ఎల్డర్ ఇటీవల గాజా నుండి తిరిగి వచ్చిన తరువాత ఎన్క్లేవ్లోని ప్రజలకు పరిస్థితులను చాలా దారుణంగా ఉన్నాయని తెలిపారు. యు యన్ అత్యవసర సహాయ చీఫ్ మార్టిన్ గ్రిఫిత్స్ జెనీవాలో మాట్లాడుతూ ఎన్క్లేవ్లోని పౌరులను రక్షించే మానవతా ప్రణాళిక తీవ్రంగా ఉందని మరియు స్ట్రిప్కు దక్షిణాన ఇజ్రాయెల్ సైనిక దాడి యొక్క తీవ్రమైన వేగం ఫలితంగా ఇకపై ఏ స్థలం సురక్షితంగా లేదని అన్నారు. సంక్షోభానికి ఒకే తీవ్రమైన విధాన ప్రతిస్పందన తుపాకీలను నిశ్శబ్దం చేయడమేనని నొక్కి చెప్పారు. యు యన్ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ , గుటెర్రెస్ లేఖకు మద్దతు తెలిపారు. గాజా ఆరోగ్య వ్యవస్థ దాని మోకాళ్లపై ఉంది అని నొక్కి చెప్పారు. బుధవారం నాటికి స్ట్రిప్లోని ఆరోగ్య సంరక్షణపై 212 దాడులను 56 సౌకర్యాలు మరియు 59 అంబులెన్స్లను ప్రభావితం చేసిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. గాజాలోని 36 ఆసుపత్రులలో 14 మాత్రమే పాక్షికంగా పనిచేస్తున్నాయని జబాలియాలోని కమల్ అద్వాన్ ఆసుపత్రిలో సదుపాయాల లేమితో, అవసరమైన వైద్య పరికరాల కొరత కారణంగా గాజా ఆరోగ్య అధికారులు బుధవారం నాడు చాలా మంది రోగులును మరియు సిబ్బందిని ఖాళీ చేయించారు. ఇది వేలాది మందికి అవసరమైన ప్రాణాలను రక్షించే సంరక్షణను కోల్పోతుంది అని ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ హెచ్చరించారు. గురువారం ఒక ప్రకటనలో యు యన్ లో నియమించిన స్వతంత్ర నిపుణుడు గాజాలోని ఆరోగ్య వ్యవస్థపై ఇజ్రాయెల్ యొక్క విశ్రాంతి లేని యుద్ధాన్ని ఖండించారు.

# కొత్త ప్రభుత్వంతో చిగురిస్తున్న ఆశలు

ఆళ్ళ రాజేందర్
7702324308

**● స్వరాష్ట్రంలో దగా పడ్డ ఉద్యోగ ఉపాధ్యాయ వర్గం ● వేతనాలు,కరువుభత్యాలు ఆలస్యం ● ఏండ్లకేండ్లు బకాయిలు ఎగవేసిన గత సర్కారు ● పదేళ్ళ లో విద్యాశాఖ పై ఒక్క సమీక్షలేదు ● ఉపాధ్యాయ,ఉద్యోగ జీవితాల్లో చీకటి నింపిన జీవో 317 ● అందుకే గత పాలకులకు బుద్ధి చెప్పిన ఉపాధ్యాయ, ఉద్యోగులు**

స్వరాష్ట్రం వస్తే ఉద్యోగ , ఉపాధ్యాయుల బతుకులు బాగుపడతాయి అనుకుంటే ఆశలు అడియాసలు అయి తీవ్ర మనోవేదనకు గురి అయింది తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ వర్గం. తెలంగాణ ఉద్యమ సమయంలో సకజనుల సమ్మె, మిలియన్ మార్చ్,వంటా వార్పు ,రోడ్లమీద బైఠాయింపులు, గ్రామాల్లో భావజాల వ్యాప్తి ఇలా ఉద్యమ నేత పిలువు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయ వంతం చేసింది ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గం. కానీ రాష్ట్ర ఆవిర్భావం కాగానే ఉద్యమ నేత ముఖ్యమంత్రి కాగానే ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు తలువులు మూసి వేయ బడ్డాయి. తీవ్రమైన అణిచివేత అధికమైపోయింది. ధర్నా చౌక్ తీసేసి ప్రజాస్వామ్య శాంతియుత నిరసనలకు అవకాశం లేకుండా చేశారు. ధర్నాలు ,నిరసనలు అంటే అరెస్టుల పర్వం కొనసాగింది సమైక్య ఆంధ్రప్రదేశ్ పాలకుల మీద ఆరోపించినట్లుగానే అరెస్టులు, అణిచివేత ,నిర్భందము అనే సంస్కృఎతి స్వ రాష్ట్రం లో కూడా కొనసాగింది. మేధావులకు అపాయింట్మెంట్ లేదు. మేధావులతో చర్చలు లేవు .ఉద్యోగ ఉపాధ్యాయుల డిమాండ్లు అన్ని ఎన్నికలతో ముడి పెట్టీ ఉప ఎన్నికలో లేదా శాసన మండలి ఎన్నికలో వస్తేనే నెరవేరుస్తాం అన్న చందంగా సీట్లు ఓట్లు అనే కొత్త సంస్కృఎతికి తెరలేపారు. మాజీ ముఖ్యమంత్రి ప్రకటించిన ఐదు శాతం ఐర్ సమస్త ఉపాధ్యాయ, ఉద్యోగ లోకాన్ని తీవ్ర ఆశ్చర్యం నిరాశ నిస్పృఎహాలకు గురిచేసింది. ఇంత తక్కువ శాతం మధ్యంతర భృఎతి ఇచ్చిన ముఖ్యమంత్రి ఎవరు లేరు. ఒకవైపు ధనిక రాష్ట్రము అంటూనే ఉద్యోగ ఉపాధ్యాయుల వేతన సవరణలో తీవ్ర అన్యాయం చేశారు. పలు మార్లు మాజీ ముఖ్యమంత్రి స్వయంగా మా ఉద్యోగులు ఉపాధ్యాయులు అద్భుతంగా పనిచేస్తున్నారు వారి వల్లనే ఈ అద్భుతమైన ప్రగతి సాధ్యమైందని , వారి ని కడువులో పెట్టుకొని చూసుకుంటాం అని వారికి దేశంలోనే ఆశ్చర్యపోయే విధంగా వేతన సవరణ చేస్తాం అని ప్రకటించారు ,కానీ వాస్తవం మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. పైకి ఉద్యోగ ఫ్రెండ్లీ అని చెప్తూ లోపల ఎనెమి లాగ వ్యవహరించారు.మన నుండి విడిపోయిన సోదర పేద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మన తెలంగాణ కంటే అధిక వేతన స్కేల్స్ అమలవుతున్నాయి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పిఆర్సీల చరిత్ర చూసినట్లయితే 1998లో చంద్రబాబు నాయుడు 11% మధ్యంతర భృతి,2003లో వైఎస్ 8%,2008లో 22%, కిరణ్ కుమార్ రెడ్డి 27% మద్యంతర భృఎతి ప్రకటించి ఉపాధ్యాయుల ఉద్యోగుల మన్నన పొందారు. ఐ ఆర్ ప్రకటించడం,వేతన సవరణ కమిటీ వేయడం ,నివేదికలు తెప్పించుకొని ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో ఫిట్మెంట్ ప్రకటించేవారు. వేతన సవరణ కమిటీ సూచించిన పలు సంస్కరణలు అమలు చేస్తూ అనుబంధ ఉత్తరువులను వెను వెంటనే విడుదల చేసేవారు .కానీ తెలంగాణ వచ్చాక ఈ సంస్కృఎతికి పూర్తిగా చరమగీతం పాడడం జరిగింది.2014 సంవత్సరం తర్వాత 43% వేతనాలు పెంచాము దేశంలోనే అత్యధిక వేతనాలు ఇస్తున్నాం అని ప్రకటించడం జరిగింది .ఇది పూర్తిగా వాస్తవ విరుద్ధం. అంతకుముందే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 39 శాతం ఫిట్మెంట్ నిర్ధారించింది. కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వేసిన వేతన సవరణనే తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక అమలు చేశారు. అప్పుడు ఉన్నటువంటి సుమారు రెండు సంవత్సరాల బకాయిలను ఎగ్గొట్టడం జరిగింది . ఫలితంగా ఇచ్చినటువంటి 43% లో నికరంగా చూసుకుంటే 27% మాత్రమే అవుతుంది.. కానీ దేశంలోనే అధిక వేతనాలు, 43% పిఆర్సి ఇచ్చాం అని గత పదేళ్లుగా చెప్తూ దుష్ప్రచారం ప్రజల్లోకి బాగా చొప్పించడం జరిగింది . ఉమ్మడి రాష్ట్రం ఇచ్చిన ఐ.ఆర్ కు అదనంగా నాలుగు శాతం కలిపి 43% ఫిట్ మెంట్ ప్రకటించి 18 నెలల బకాయిలు విడతల వారీగా చెల్లించి నూతన సంస్కృఎతికి తెర లేపడం జరిగింది. తర్వాత 2018లో తెలంగాణ రాష్ట్రంలో వేసిన మొదటి వేతన సవరణ కమిటీ పూర్తిగా అన్యాయం చేసింది .పలుమార్లు త్వరలోనే పీఆర్సీ ఇస్తాం అని ప్రకటించి మూడు సంవత్సరాలు కాలయాపన చేశారు. తర్వాత మధ్యంతర భృఎతి లేకుండానే మూడేళ్ల బకాయిలు ఇవ్వకుండా సంఘాలతో సరైన చర్చలు లేకుండా 30% ఫిట్మెంట్ ప్రకటించడం మూలంగా తొలిపిఆర్సి పేరుకే 30% ఇచ్చినట్లు అయింది. పేరుకే 30% ఇచ్చినప్పటికిని కూడా 3 సంవత్సరాల బకాయిలు ఇవ్వక పోయేసరికి అది కూడా నికరంగా 15 శాతానికి మాత్రమే సమానం అవుతుంది. ఒక సంవత్సరం బకాయిలు పదవీ విరమణ అనంతరం లేదా ఉద్యోగి చనిపోయినప్పుడు ఇస్తాం అనడం హాస్యాస్పదం. ఇది దేశంలో ఎక్కడా లేదు. పస్తుతం తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత వేసిన రెండవ వేతన సవరణ కమిటీని స్వాగతిస్తున్నాము ,కానీ ఐదు శాతం మధ్యంతర భృఎతి ప్రకటించడం ఖండించవలసిన విషయం. ఉమ్మడిఆంధ్రప్రదేశ్లో వేతనాలు మొదటి తేదీనే జమ అయ్యేవి. మెడికల్ ఇతర రకాల బిల్స్ అన్ని ఖజానా శాఖ నుండి బ్యాంకు కు వెళ్లిన రోజే జమ అయ్యేవి. ప్రస్తుతం తెలంగాణలో వేతనాలే కాదు, అత్యవసరమైన మెడికల్ బిల్లులు కూడా ఎప్పుడు జమవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. మన రాష్ట్రంలో ఏబిల్లులైనా కొద్దిరోజులు ఉమ్మడి జిల్లా మొత్తం ఒకేసారి జమయ్యాయి .కొద్దిరోజుల తర్వాత నూతన జిల్లాల వారీగా జమయ్యాయి .ఇప్పుడు ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ వారీగా జమవుతున్నాయి. ఒకే డిపార్టుమెంటులో వివిధ రోజుల్లో వేతనాలు జమకావడం దేశంలో ఎక్కడా లేదు. అదేవిధంగా ఒకే జిల్లాలో వివిధ శాఖల ఉద్యోగులకు వివిధ తేదీల్లో వేతనాలు జమ కావడం దేశంలో ఎక్కడా లేదు. ఇంకా ఉపాధ్యాయుల సరెండర్ లీవ్, పార్ట్ ఫైనల్ పేమెంట్ , జిపిఎఫ్ లోన్స్ ,పదవీ విరమణ బకాయిలు ఎప్పుడూ జమవుతాయో ఆ భగవంతుడికే తెలియాలి, అలాగే పెన్షనర్లకు పెన్షన్లు కూడా సకాలంలో జమకావడం లేదు. సకాలంలో వేతనాలు జమ కాక వ్యక్తిగత రుణాలు, ఇంటి రుణాలకు సంబంధించి చెక్స్ బౌన్స్ అయి ఉపాధ్యాయుల ఉద్యోగుల సిబిల్ స్కోర్ పై ప్రభావం చూపిస్తుంది. ఇన్ని రకాలుగా దగా పడతాం అని ఊహించలేదు. ఏదైనా అనివార్య కారణాలవల్ల ఉపాధ్యాయులు సెలవు పెట్టుకున్నట్లయితే ఆ వేతనం సప్లిమెంటరీ బిల్ చేసుకున్నట్లయితే ఆ వేతనం ఎప్పుడు పడుతుందో చెప్పడం ట్రెజరీ ఆఫీసర్ల వల్ల కూడా కావట్లేదు .ఇప్పటికిప్పుడు చూసుకుంటే వివిధరకాల ప్రయోజనాలకు సంబంధించిన బిల్స్ అన్నీ కూడా ఏడాదికిపైగా పెండింగ్లో ఉంటున్నాయి .రకరకాల అవసరాల కోసం ఉద్యోగులు ఉపాధ్యాయులు దాచుకున్న సొమ్మును తిరిగి తీసుకోవడానికి సంవత్సరం కాలం పైగా ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది.మరోవైపు ముఖ్యమంత్రితెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు, సం ఘాలకు కనీసం సమయం కేటాయించకుండా ,చర్చలు జరపకుండా సంఘాలకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించకుండా ఎన్నో రకాల తీవ్ర వేధింవులకు గురిచేయడం జరిగింది. ప్రభుత్వానికి అవసరం అనుకున్నప్పుడే కొందరిని మాత్రమే పిలిపించుకొని ఏకపక్షంగా నిర్ణయాలు ప్రకటించి బలవంతంగా రుద్దడం మాత్రమే జరిగింది.8 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వర్గం పదోన్నతులు లేకుండా వేలాది ఉపాధ్యాయులు పదవీ విరమణ చెందారు .అలాగే బీఈడీ టిటిసి చేసిన ఎందరో నిరుద్యోగులు టీచర్ రిక్రూట్మెంట్ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ పదేళ్ల కాలంలో కేవలం ఒకే ఒక్క డీఎస్సీ నిర్వహించి మూడేళ్లపాటు భర్తీ చేయడం జరిగింది. ఇబ్బడి ముబ్బడిగా గురుకులాలను పెంచి అరకొర వసతుల మధ్య నడిపిస్తూ గ్రామాల్లో నెలకొన్న పాఠశాలలను పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగింది. కేవలం నాలుగు లక్షల మంది విద్యార్థులను చూపించి 20 లక్షలకు పైగా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం విద్యను దూరం చేయడం జరిగింది. సంఘాలతో చర్చించకుండానే హడావుడిగా మన ఊరు మనబడి అంటూ ప్రారంభించి పెద్ద ఎత్తున ప్రచారం చేసుకోవడం జరిగింది. నెలల తరబడి మధ్యాహ్న భోజనం కార్మికుల బిల్లులు పెండింగ్లో ఉండి పేద విద్యార్థులకు పోషకాహారం అందించడంలో కూడా తీవ్రమైన ఇబ్బందులు ఎదురయ్యాయి. మధ్యాహ్నం భోజనం బిల్లులకే దిక్కులేదు.. వారికి నెలల తరబడి వేతనాలు చెల్లించలేదు కానీ హడావుడిగా ఎన్నికల వేళ సీఎం బ్రేక్ఫాస్ట్ స్కీం అంటూ మధ్యాహ్న భోజన కార్మికులకు తలకు మించిన భారం మోపడం జరిగింది. పాత ఉమ్మడి జిల్లాను ఒకే జోన్లో ఉంచకుండా ఇష్టానుసారం జోన్లు మల్టీ జోన్లుగా విభజించి ఉద్యోగుల విభజన చేసి నానా హడావుడిగా జీవో 317 అమలు చేసి ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాల జీవితాల్లో పెద్ద అలజడి లేపడం జరిగింది. ఏకపక్షంగా రాత్రికి రాత్ర జీవో 317 అమలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయ బతుకులలో అంధకారం నింపడం జరిగింది. పాఠశాలల్లో సర్వీస్ పర్సన్ లను తొలగించి పారిశుధ్య నిర్వహణ బాధ్యతలను గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలు స్థానిక సంస్థలకు అప్పగించడం జరిగింది. కానీ క్షేత్రస్థాయిలో స్థానిక సంస్థలు పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ బాధ్యతను తమ వల్ల కాదంటూ చేతులెత్తేసాయి .పాఠశాలల్లో మరుగుదొడ్లు ,తరగతి గదులు, మైదానాలు చెత్త



,చేరారంతో అపరిశుభ్ర వాతావరణంలో ఉంటున్నాయి. పాఠశాలల్లో సర్వీస్ పర్సన్ ఇవ్వండి అని ఉపాధ్యాయ సంఘాలు ఎంత మొత్తుకున్నా కనీస స్పందన లేకుండా ఒక ఆసరా పెన్షన్ కు సమానం అయిన వేతనం తీసుకునే సర్వీస్ పర్సన్స్ కూడా నియమించలేదు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృఎష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులే తలాకొంత డబ్బు వేసుకుని పారిశుధ్యాన్ని నిర్వహించుకునే దుస్థితి ఏర్పడింది. కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయులే చీవుర్లు పట్టి శుభ్రం చేసిన సందర్భాలు ఉన్నాయి.ఉద్యోగ ఉపాధ్యాయుల మీద అసత్య ప్రచారాలను ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలు మరియు వారి కుటుంబ సభ్యులు అందరూ కూడా మార్పు కోరుకొని ప్రభావితం చేయడం జరిగింది. ఇకనైనా కొత్త ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగ ఆకాంక్షలు అర్థం చేసుకుని మొదటి వారంలో వేతనాలు జమ చేస్తూ అన్ని రకాల చర్యలు తీసుకోవాలి. కరువు భత్యం ఎప్పటికప్పుడు ప్రకటించాలి. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వునరుద్ధరించాలి. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ వునరుద్ధరించి సమావేశాలు నిర్వహిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పైన చర్చలు జరపాలి. అన్ని కార్పొరేట్ హాస్పిటల్ లో అమలయ్యేలా నూతన ఆరోగ్య పాలసి రూపొందించాలి. 317 జీవో వల్ల స్థానికత కోల్పోయిన ఉద్యోగ ఉపాధ్యాయుల జీవితాలలో వెలుగు నింపాలి. 317 జీవో సమీక్షించి దశలవారిగా ఉద్యోగ ఉపాధ్యాయులను స్థానిక జిల్లాలకు పంపిస్తూ చర్యలు చేపట్టేలా సంఘాలతో చర్చలు జరిపి ఉపశమనం కలిగించాలి. ఎన్నో ఏళ్లుగా ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న పదోన్నతులు బదిలీలు నిర్వహించాలి . కోర్ట్ లలో ఉన్న న్యాయపరమైన సమస్యల అధిగమించే విధంగా చర్యలు తీసుకొని వ్యవస్థల అభివృఎద్ధి కోసం బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కు నాణ్యమైన విద్య అందించేలా కృఎషి చేయాలి..మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రద్దు,ఆరు నెలల లోవు కొత్త పిఆర్సి అమలు చేయాలి.సప్లిమెంటరీ బిల్లు లు 15 రోజుల్లో క్లియర్ చేస్తూ ఉద్యోగ ఉపాధ్యాయ స్నేహపూర్వక ప్రభుత్వం అని నిరూపించుకొని ఉపాధ్యాయుల,ఉద్యోగుల మనసుల్లో స్థానం సంపాదించుకోవాలి. ప్రజాస్వామ్యయుతంగా సంఘాలను సంప్రదిస్తూ ,సమయం ఇస్తు దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తే ఉద్యోగ ఉపాధ్యాయులు ఈ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం , మద్దతు ఇస్తూనే ఉంటారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మంచి రోజులు వస్తాయని, మళ్ళీ పూర్వ వైభవం వస్తుందని స్వర్ణ యుగం ప్రారంభమవుతుందని ఈ ప్రభుత్వం మీద విశ్వాసంతో ఉన్నారు. కాబట్టి ఉద్యోగ ఉపాధ్యాయ వర్గ ఆశలు అంచనాలు అడియాసలు కాకుండా సంఘాలతో ప్రజాస్వామ్య యుత పద్ధతుల్లో చర్చిస్తూ సమస్యలను దశలవారీగా పరిష్కరించుకుంటూ ముందుకు వెళితే ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఈ ప్రభుత్వానికి బ్రహ్మరథం పడతాయని చెప్పడంలో అనుమానం లేదు గత పది ఏళ్ల పాలనలో జరిగిన అణిచివేత నిర్బంధ ఖాండ నుంచి విముక్తులమై మంచి రోజులు వస్తాయని ఆశగా ఎదురుచూస్తున్నారు .అందుకే మార్పు కోసం ఉద్యోగులు ఉపాధ్యాయుల కుటుంబాలు బాసటగా నిలవడం జరిగింది.

## సోనియా గాంధీ పుట్టిన రోజు ఘనంగా జరుపుతాం : వీహెచ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ రేపు (డిసెంబరు 9) పుట్టినరోజు జరుపుకోనున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో, సోనియా పుట్టినరోజును ఘనంగా జరుపుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై నమ్మకం ఉంచి తెలంగాణ ప్రజలు తీర్పు ఇచ్చారు. పదేళ్ల కాలంగా తెలంగాణ ప్రజలు బాధలు పడుతున్నారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు సమయంలో తుపాను ఆందోళన కలిగించింది. ప్రభుత్వ ఏర్పాటు కార్యక్రమం జరిగే ఆ ఒక్క రోజున వర్షం పడకుండా చూడు తల్లీ అని పెద్దమ్మ తల్లిని కోరుకున్నారు. ఆయమ్మ కరుణించింది. సోనియా, రాహుల్, ప్రియాంక తదితరులు హాజరైన ఆ కార్యక్రమం నిన్న ఘనంగా జరిగింది. నిన్న వర్షం లేకపోవడంతో గ్రామాల నుంచి కూడా ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలు సంతోషంతో వెనుదిరిగారు. అమ్మ నా కోరిక నెరవేర్చడంతో ఈ ఉదయం పెద్దమ్మ తల్లి గుడికి వెళ్లి పూజలు చేసి వచ్చాను. అదే విధంగా సోనియా గాంధీ జన్మదినం. ఆమె 77 ఏళ్లు నిండి 78వ పడిలో ప్రవేశిస్తున్నారు. అందుకు గుర్తుగా 78 కేజీల కేక్ కట్ చేస్తున్నాం. రేవు ఉదయం 11.30 గంటలకు గాంధీభవన్ లో ఈ వేడుక ఉంటుంది. సోనియా పార్టీ పరంగా ఎంతో త్యాగం చేసి తెలంగాణ ఇచ్చారు. ప్రతి జిల్లాలోనూ పుట్టినరోజు వేడుకలు జరపడం ద్వారా ఆమెకు కృతజ్ఞతలు తెలపాల్సిన అవసరం ఉంది అని వీహెచ్ వివరించారు.

# నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహాలక్ష్మి పథకం

**● పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ● రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లవచ్చు ● ప్రజా రవాణా వ్యవస్థలో చరిత్రాత్మక నిర్ణయం ● స్థానికత గుర్తింపు కార్డు చూపించి ప్రయాణించవచ్చు : ఆర్టీసీ ఎండీ**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 9వ తేదీ (శనివారం) మధ్యాహ్నం నుంచి రాష్ట్రంలో బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించ వచ్చని తెలిపింది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి పథకం ఒకటి. అయితే, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా ప్రయాణికుల ఛార్జి మొత్తాన్ని ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించనుంది. రాష్ట్రంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణం పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేయాలని సీఎం రేవంతడ్డి ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు అసెంబ్లీ ప్రాంగణం నుంచి ఈ పథకం ప్రారంభిస్తాం. మహిళా మంత్రులు, సీఎస్, ఎమ్మెల్యేలు, మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ప్రజా రవాణా వ్యవస్థలో చరిత్రాత్మక నిర్ణయం ఇది. ఈ పథకం ద్వారా ప్రజా రవాణాకు మేలు జరుగుతుంది. మహిళా సాధికారతకు దోహద పడుతుంది. కొవిడ్ తర్వాత దేశ వ్యాప్తంగా ప్రైవేటు వాహనాల సంఖ్య పెరిగింది. దీని వల్ల ఆర్టీసీపై తీవ్ర ప్రభావం పడింది. పెరుగుతున్న వాహనాల వల్ల రోడ్డు ప్రమాదాలు, కాలుష్యం పెరుగుతోంది. ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల మహిళలకు రక్షణ ఉంటుంది. ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది.

పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఏదో ఒక స్థానికత ధ్రువీకరణ గుర్తింపు కార్డు చూపిస్తే సరిపోతుంది. ప్రయాణ సమయంలో మహిళా ప్రయాణికులకు జీరో టికెట్ ఇస్తాం. 5.. 6 రోజుల తర్వాత ఎలక్ట్రానిక్ మిషన్ ద్వారా జీరో టికెట్ ప్రింటింగ్ చేస్తాం. కొన్ని రోజులు గడిచిన తర్వాత దీనిపై సమీక్షించి.. ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతాం. ప్రస్తుతం 7,200 సర్వీసులను మహాలక్ష్మి పథకం కోసం ఉపయోగిస్తాం అని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు.

## తెలంగాణ విద్యుత్ రంగంపై
# సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**● సమీక్షలో పాల్గొన్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, పొన్నం ప్రభాకర్ ● సీఎస్ శాంతికుమారి ● విద్యుత్శాఖకు చెందిన ఉన్నతాధికారులతో పాటు ట్రాన్స్కో, జెన్కో అధికారులు**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విద్యుత్ రంగంపై తెలంగాణ సీఎం రేవంతడ్డి సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమీక్షలో మంత్రులు ఉత్తమ్కుమార్రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతికుమారి, విద్యుత్శాఖకు చెందిన ఉన్నతాధికారులతో పాటు ట్రాన్స్కో, జెన్కో అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ సంస్థల స్థితిగతులు, డిమాండ్, కొనుగోళ్లు, బకాయిలు తదితర అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. విద్యుత్ రంగంపై ఆ శాఖ అధికారులు పవర్పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం రెండు గ్యారంటీలపై సీఎం రేవంతడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సదుపాయం, రూ.10 లక్షల విలువైన ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసే అంశాలపై అధికారులతో సమావేశం జరిపారు. సీఎంగా రేవంత్ ప్రమాణస్వీకారం అనంతరం గురువారం నిర్వహించిన మంత్రివర్గ తొలి సమావేశంలో రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ పనితీరుపై వాడీవేడి చర్చ జరిగింది. విద్యుత్ రంగంలో ఏం జరిగిందో తెలుపుతూ సమగ్రంగా శ్వేతపత్రం విడుదల చేయాలని మంత్రివర్గం అభిప్రాయపడింది. ఆ శాఖలో వాస్తవాలను వెల్లడించకుండా చాలాకాలంగా దాచిపెట్టడాన్ని తప్పుపడుతూ ఉన్నతాధికారిపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. విద్యుత్ సంక్షోభం తెచ్చేలా కుట్ర జరిగిందని రేవంత్ అభిప్రాయపడినట్లు సమాచారం. విద్యుత్ సంస్థలకు ఇప్పటివరకు రూ.85 వేల కోట్ల అప్పులున్నట్లు సీఎంకు అధికారులు చెప్పారని తెలుస్తోంది.

## ప్రభుత్వ సలహాదారుగా
# కోదండరామ్

**● కోదండరామ్ అనుభవాన్ని ఉపయోగించుకుంటామని ఇంతకు ముందే చెప్పిన రేవంత్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ కోదండరామ్ ది ఒక ప్రత్యేకమైన స్థానం. ఉద్యమ సారథిగా ఆయన తెలంగాణ సాధన పోరాటాన్ని ముందుండి నడిపించారు. సకలజనుల సమ్మెతో ఉద్యమాన్ని తార స్థాయికి తీసుకెళ్లారు. మరోవైపు, కోదండరామ్ అనుభవాలని, ఆయన ఆలోచనలను ఉపయోగించుకుంటామని ఇంతకు ముందే సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన సంగతి తెలిసిందే. ఆయన సలహాలను తీసుకుంటామని రేవంత్ చెప్పారు. చెప్పినట్టుగానే కోదండరామ్ కు రేవంత్ రెడ్డి కీలకమైన బాధ్యతను అప్పగించబోతున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా కోదండరామ్ ను నియమించే అవకాశం ఉందని చెవుతున్నారు. ఎన్నికల ముందు నుంచి కూడా రేవంత్, కోదండరామ్ ఎన్నోసార్లు కలిశారు. కాంగ్రెస్ తో కోదండరామ్ పార్టీ టీజేఎస్ పొత్తు పెట్టుకుంది. అయితే, ఈ ఎన్నికల్లో పోటీ చేయనని కోదండరామ్ చెప్పడంతో... టీజేఎస్ కు కాంగ్రెస్ టికెట్లు కేటాయించలేదు. ఇప్పుడు ఆయనకు ప్రధాన సలహాదారు పదవిని ఇవ్వనున్నట్టు సమాచారం. కోదండరామ్ తన పక్కన ఉంటే సీఎంగా తాను సక్సెస్ కావడానికి ఆయన సలహాలు, సూచనలు దోహదపడతాయని రేవంత్ భావిస్తున్నారు

# అనుభవానికి అందలం

**● శేషాద్రి, శివధర్ రెడ్డిలకు ప్రాధాన్యత ● పీఎంఓ, కేసీఆర్ వద్ద పని చేసిన ఐఏఎస్ శేషాద్రి ● నిజాయితీపరుడుగా పేరు తెచ్చుకున్న ఐపీఎస్ శివధర్ రెడ్డి ● శేషాద్రికి రెవిన్యూ - భూ వ్యవహారాల్లో అపారమైన అనుభవం ● ముఖ్యమంత్రి క్యాడర్‌లో ఇక కీలక పాత్ర**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ తన టీంను సిద్ధం చేసుకుంటున్నారు. కీలకమైన ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శిగా వి. శేషాద్రిని ఎంపిక చేసుకున్నారు. నియామక ఉత్తర్వులు జారీ చేసారు. అదే విధంగా పాలనలో కీలకమైన నిఘా వ్యవస్థ అధిపతిగా సీనియర్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డిని నియమించారు. శేషాద్రికి రెవిన్యూ – భూ వ్యవహారాల్లో అపారమైన అనుభవం ఉంది. గతంలో ప్రధాని కార్యాలయం , కేసీఆర్ వద్ద కార్యదర్శిగా పని చేసారు. పరిపాలన పరంగా అనుభవం ఉన్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లో ఉన్నతాధికారి శేషాద్రిని భాగస్వాములు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. తెలంగాణ సీఎం రేవంత్ కీలక నియామకాల పైన కసరత్తు చేస్తున్నారు. 1999 ఐఏఎస్ బ్యాచ్ అధికారి అయిన శేషాద్రికి రెవెన్యూ చట్టాలు, భూ వ్యవహారాల్లో అపారమైన పరిజ్ఞానం, అవగాహన ఉంది. 2013 ఆగస్టు 22 నుంచి 2020 ఆగస్టు 22 వరకు ప్రధాన మంత్రి కార్యాలయం (జీఏడీ)లో డైరెక్టర్, జాయింట్ సెక్రటరీ హోదాల్లో ఆయన డిప్యుటేషన్ మీద పని చేసారు. తరువాత సీఎం కేసీఆర్ కు ముఖ్య కార్యదర్శిగా వ్యవహరించారు. ధరణి ప్రాజెక్టులో కీలకంగా పని చేసారు. 2022 నుంచి సాధారణ పరిపాలనా శాఖ ముఖ్య కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ముఖ్యంగా తెలంగాణలోని భూములు, రెవెన్యూ సంబంధిత వ్యవహారాలు ఆయనకు కొట్టిన పిండి అనే అభిప్రాయం ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన 'ధరణి' పోర్టల్లో ఆయన కీలక భాగస్వామి. అప్పట్లో కేంద్ర సర్వీసుల్లో ఉన్న శేషాద్రిని కేసీఆర్ రాష్ట్రానికి తెప్పించుకున్నారు. గతంలో ఆయన రంగారెడ్డి జిల్లా కలెక్టర్గా, ఉమ్మడి రాష్ట్రంలో చిత్తూరు కలెక్టర్గా సేవలందించారు. ఆయన ఏనాడూ అవినీతి ఆరోపణలను ఎదుర్కోలేదు. పైగా ముక్కు సూటి మనిషి అనే పేరుందని అధికారులు చెబుతుంటారు. శేషాద్రికి కీలక బాధ్యతలను అప్పగించడాన్ని బట్టి, సీఎం రేవంతడ్డి ప్రాధాన్యతలను అర్థం చేసుకోవచ్చని వారు అంటున్నారు. రేవంతడ్డి పలు సందర్భాల్లో ధరణి పోర్టల్పై ఆరోపణలు చేశారు. ఆ పోర్టల్ను సంస్కరిస్తామని ప్రకటించారు. ఈ నేపథ్యంలో శేషాద్రికి ఆ బాధ్యతలను అప్పగిం చినట్లు స్పష్టమవుతోంది. రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్గా అదనపు డీజీ శివధర్రెడ్డిని నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణకు చెందిన శివధర్రెడ్డి కూడా నిజాయితీపరుడని పేరు తెచ్చుకున్నారు. ఇంటెలిజెన్స్, కౌంటర్ ఇంటెలిజెన్స్, యాంటీ నక్సల్స్ ఇంటెలిజెన్స్ వింగ్–ఎస్ఐబీ, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ వంటి విభాగాల్లో ఆయనకు మంచి అనుభవం ఉంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత కూడా ఆయన ఐజీ ర్యాంకులో ఇంటెలిజెన్స్ చీఫ్గా రెండేళ్లపాటు సేవలం దించారు. హైదరాబాద్ పాతనగరంలో, దక్షిణ మండలం డీసీపీగా ఆయన పనిచేసిన సమయంలో మతకల్లోలాలను సమర్థంగా నియం త్రించారు. ఈ కారణాలతో శివధర్రెడ్డికి కీలక పదవిని ఇచ్చినట్లు తెలుస్తోంది.

# స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్

**● వికారాబాద్ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రికార్డు ● మంత్రిగా పనిచేసిన అనుభవం**

**● ముఖ్యమంత్రి జిల్లాకే దక్కిన స్పీకర్ పదవి ● ఎంపీటీసీగా రాజకీయ అరంగేట్రం ● ప్రజాప్రతినిధిగా తిరుగులేని నిబద్ధత ● కాంగ్రెస్ పార్టీలో పలు పదవుల నిర్వహణ ● మాజీ కేంద్రమంత్రి వెంకట స్వామికి సమీప బంధువుగా సుపరిచితం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఎన్నిక కానున్నారు. మంత్రి మాజీ మంత్రి సీనియర్ రిజిస్లేటర్ అయిన ప్రసాద్ కుమార్ తొలుత మంత్రి పదవిని ఆశించినప్పటికీ తీవ్ర పోటీ నెలకొన్న నేపథ్యంలో అధిష్టాన వర్గం స్పీకర్ గా ఆయన పేరును ఎంపిక చేయడం జరిగింది. దీంతో అసెంబ్లీలోని కీలకమైన సీఎం, స్పీకర్ పదవులు రెండూ వికారాబాద్ జిల్లాకే దక్కడంతో జిల్లాలోని ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి సమీప బంధువైన ప్రసాద్ కుమార్ మొదట ఎంపీటీసీగా గెలుపొంది రాజకీయ అరంగేట్రం చేశారు. ఆయన 21 ఏళ్లలోనే రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ స్థాయికి ఎదిగారు. వికారాబాద్ నియోజకవర్గం నుంచి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన ఇదివరకు రాష్ట్ర మంత్రిగా సేవలు అందించారు. తాండూరు మండలం బెల్కటూరుకు చెందిన పాల ఎల్లమ్మ, ఎల్లయ్యలు ప్రసాద్కుమార్ తల్లిదండ్రులు. ఆయనకు ఆరుగురు అక్కలు, ఇద్దరు చెల్లెళ్లు ఉన్నారు. ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో 1989లో రాజకీయాల్లోకి అడుగు పెట్టిన ప్రసాద్కుమార్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, ఎస్సీ సెల్ జిల్లా, రాష్ట్ర కో ఆర్డినేటర్లుగా బాధ్యతలు చేపట్టారు. 1994 నుంచి ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమైన వికారాబాద్ నుంచి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. 2002లో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో కొంశెట్పల్లి నుంచి విజయం సాధించి మర్పల్లి మండలం ఎంపీపీగా ఎన్నికయ్యారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు ప్రయత్నించగా, ఆ ఎన్నికల్లో టీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పోటీ చేయడంతో అలయెన్స్ భాగంగా వికారాబాద్ను టీఆర్ఎస్కు కేటాయించారు. దీంతో అప్పుడు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కలేదు. అయితే, ఆ తరువాత మూడేళ్లకు. చంద్రశేఖర్ సహా మిగతా టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేయడంతో 2008, మేలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రసాద్కుమార్ తన ప్రత్యర్థి చంద్రశేఖర్పై గెలుపొంది తొలిసారిగా అసెంబ్లీలో అడుగు పెట్టారు. అనంతరం 2009 ఏప్రిల్లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ప్రసాద్కుమార్ తన ప్రత్యర్థి చంద్రశేఖర్పై మరోసారి గెలుపొందారు. 2012లో కిరణ్కుమార్రెడ్డి కేబినెట్లో చేనేత, జౌళి శాఖ మంత్రిగా కొనసాగారు. మూడవసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రసాద్కుమార్కు అసెంబ్లీ స్పీకర్ పదవి దక్కడం పట్ల వికారాబాద్ నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. మంత్రి పదవి ఆశిస్తే స్పీకర్ పదవి దక్కింది. మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన ప్రసాద్కుమార్ రాష్ట్ర మంత్రివర్గంలో చోటు ఆశించారు. రేవంతడ్డి కేబినెట్లో బెర్తు లభిస్తుందన్న ఆశాభావంతో ఉన్నారు. అయితే ప్రసాద్కుమార్ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు కూడా ఎక్కువ సంఖ్యలో ఉండడంతో ఆయనకు ఏ విధంగా అవకాశం కల్పించాలనేది పార్టీ అధిష్ఠానం పెద్దల వద్ద చర్చకు వచ్చింది. పార్టీ అధికారంలో లేని పదేళ్లు పార్టీలోనే కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రసాద్కుమార్కు ఎట్టి పరిస్థితుల్లో పదవి దక్కాల్సిందేనంటూ సీఎం రేవంతడ్డి పట్టుబట్టినట్లు తెలిసింది. రేవంతడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటి నుంచి ప్రసాద్కుమార్తో ఆయనకు సాన్నిహిత్యం పెరుగుతూ వచ్చింది. రేవంతడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఇద్దరి మధ్య ఆత్మీయత మరింత పెరిగింది. రేవంతడ్డికి అత్యంత సన్నిహితుడిగా ప్రసాద్కుమార్ ముద్రపడింది. మంత్రి పదవిని ఆశించిన ప్రసాద్కుమార్కు ఆయన సామాజిక వర్గం నుంచే తీవ్ర పోటీ ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో ప్రసాద్కుమార్ ఉన్నత పదవైన అసెంబ్లీ స్పీకరే సరైనదని భావించి ఆయనను ఖరారు చేసినట్లు తెలుస్తోంది. మంత్రి పదవి దక్కకుండా ఉండేకంటే అత్యున్నతమైన స్పీకర్ పదవిలో కొనసాగడం ఎంతో గౌరవప్రదమని ప్రసాద్కుమార్కు పలువురు నచ్చజెప్పినట్లు పార్టీ వర్గాలు తెలిపారు. కేంద్రమంత్రి గా పనిచేసిన సీనియర్ నేత గడ్డం వెంకటస్వామికి ప్రసాద్ కుమార్ సమీప బంధువు కావడం విశేషం.

THE COSMOS CO-OP. BANK LTD.
(Multistate Scheduled Bank)

Regd. Office : 'Cosmos Tower', Plot No. 6, ICS Colony, University Road, Ganeshkhind, Pune - 411007.

**Notice of Special General Meeting (For Members Only)**

A Special General meeting of members of The Cosmos Co-op. Bank Ltd. will be held on **Saturday, 30th December 2023 at 11.00 am on 4th Floor, Cosmos Tower, Plot No. 6, ICS Colony, University Road, Ganeshkhind, Pune - 411007.** The following business will be transacted in this meeting. You are requested to attend this meeting.

**Agenda of the meeting**

1. To consider and approve the scheme of Amalgamation of Bengaluru based 'The National Co-op. Bank Ltd'. into The Cosmos Co-op. Bank Ltd. and to send the recommendation to Reserve Bank of India for approval of the scheme.
2. To consider and adopt amendments proposed by Board of Directors to the existing Bye-Laws of the Bank.

**Date:** 06th December 2023
**Place :** Pune

**By the order of Board of Directors**
**Mrs. Apekshita Thipsay**
**Managing Director**

**Notes**

1. The meeting shall commence at 11.00 am sharp. If the required quorum of members is not present at the commencement of the meeting, it shall be adjourned. The adjourned meeting will resume business on the same day, at the same place, at 11.30 am., irrespective of the quorum, in which, only the business mentioned in the Notice of the Meeting shall be transacted.
2. All documents and information relating to the business to be transacted at this Special General Meeting to be held on 30th December 2023 will be available at Cosmos Tower - Bank's Head Office up to Friday 22nd December 2023 on working days, during 11.00 am to 4.00 pm
3. Members are requested to submit their queries, if any, regarding the business to be transacted at this Special General Meeting, in writing at the Bank's Head Office upto Friday 22nd December 2023 on working days, during 11.00 am to 4.00 pm
4. Members are requested to note that considering the agenda subjects, requiring voting of members, only the eligible members as per the Bye-Laws of the Bank will be permitted to attend and vote.
5. Members are kindly requested to carry the Membership Photo Identity Card for the meeting.

**Note :** Above Notice in English may not be taken as verbatim translation of the notice in Marathi language. For all purposes, Marathi notice only shall be taken as authentic.

**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

Regd. Office: Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001.
CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427

దిగువ శాఖలనుండి 31.12.2022 & MSGL, SPL-16, One plus, Guide Prepaid, Super value, ADGL and all other 6 months tenure Gold loans up to 31.03.2023 and MSGB, SME Suvarna & EMI due up to 30.09.2023 వరకు బంగారు నగలపై రుణం తీసుకున్నవారందరికీ ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 16.12.2023 & 18.12.2023 ఉ.10.00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**Auction Date: 16.12.2023 - AFZALGUNJ-GOWLIGUDA CHAMAN ROAD:** F3812, F7389, F7611, F7670, F7724, F7768, F7769, F7779, F7780, F7843, F7863, F7864, F7891, F7900, F7917, F7918, F7919, F7920, F7929, F7932, F7946, F7960, F8004. **AMBERPET:** F14090, F14173, F14219, F14607. **CHAITANYAPURI-HYDERABAD:** F11476, F11517, F11531, F11532, F11545, F11576, F11587, F11599, F11605, F11607, F11608, F11645, F11655, F11702, F12147, F12205. **GUDIMALKAPUR-HYDERABAD:** F18774, F19191, F19336, F19388, F19447, F19451, F19725, F19733, F19929, F19963, F19979, F19997, F20046. **KARWAN-HYDERABAD:** F11004, F11110, F11185, F11332, F11373, F11407, F11503, F11526, F11626, F11665, F11758, F11830, F7104, F7185, F8895. **KAVADIGUDA-SECUNDERABAD:** F8968, F9237, F9364. **KISHANBAGH-HYDERABAD:** F10879, F10996, F11032, F11114, F11142, F11275, F11370, F11572, F11592, F12678. **LANGER HOUSE-HYDERABAD:** F10975, F11028, F11102, F11741. **MALAKPET-MARKET YARD STREET:** F9054, F9067, F9131, F9204, F9884. **MEHDIPATNAM-CITY BUS STAND:** F13336, F13400, F13592, F13602, F13633, F13708, F13844, F13889, F13893, F13906, F13910, F13953, F14027, F14070, F14125, F14131, F14150, F14179, F14924, MHCB#128/T2-MG, MHCB#321/T2-MG, MHCB#509-MG, MHCB#525-MG, MHCB#531-MG. **NIMBOLI ADDA-KACHIGUDA:** F11206, F11261, F11295, F11302, F11426, F11484, F11524, F11548, F11557, F11606, F11607. **PURANAPOOL-HYDERABAD:** F11108, F11327, F11570, F11699, F11790, F11991, F12034, F13385, F13436, F18955, F19839, F19936, F20104, F21251, F22838, F23992, F27930, F28211, F28253, F28416, F28649, F28659, F28686, F28698, F28743, F28773, F28920, F29000, F29082, F29168, F29247, F29312, F29436, F29453, F29458, F29533, F29645, F29686, F29730, F29771, F29825. **R P ROAD-SECUNDERABAD:** F8053, F8142, F8151, F8152, F8182, F8201, F8213, F8310, F8316, F8337, F8346, F8364, F8389, F8428, F8456. **RAM NAGAR-HYDERABAD:** F11968, F12088, F12116, F12156, F12198, F12206, F12214, F12222, F12256, F12280, F12317, F12332, F12356, F12364, F12394, F12405, F12461. **RAMKOTE- X ROAD:** F10006, F10030, F10076, F10645, F8005, F9788, F9938, F9941, F9942. **SAIDABAD-MADANNAPET:** F16260, F16373, F16376, F16697, F16873, F16907, F16980, F17025, F17052, F17088, F17153, F17206, F17400, F17401, F17406, F17424, F17443. **SAIDABAD-MAIN ROAD:** F3939, F6850, F6987, F8886, F8980, F9075, F9077, F9165, F9225, F9266, F9301, F9351, F9361, F9362, F9371, F9379, F9412, F9461, F9463, F9481. **SANATHNAGAR:** F14303, F14507, F14739, F14741, F14758, F14769, F14796, F15416, F9942. **SANTHOSH NAGAR:** F12520, F12527, F12597, F12599, F12606, F12622, F12727, F12788, F12829, F20646, F21186, F21259, F21510, F21653, F21655, F21674, F21682, F21689, F21781, F21881, F21904, F22027, F22045. **SEETARAMPET-HYDERABAD:** F11643, F13475, F13590, F13908, F14037, F14159, F14170, F14177, F14195, F14437, F14474, F14494, F14577. **SEETHAFHAL MANDI:** F10066, F10082, F10183, F10221, F10231, F10240, F10261, F10270, F10297, F10334, F10402, F10412, F10431, F10472, F10473, F10486, F10495, F10518, F11329, F9930. **SHALIVAHANA NAGAR-HYDERABAD:** F10241, F11790, F11811, F15367, F15419, F15624, F15722, F15854, F15861, F15890, F15993, F16073, F16092, F16094, F16222, F5176. **TOLI CHOWKI:** F15157, F15200, F15205, F15234, F15245, F15270, F15282, F15336, F15386, F15443, F15450, F15544, F15610. **WARASIGUDA:** F13515, F13715, F13854, F13885, F13886, F13888, F13913, F13929, F13938, F13961, F14031, F14032, F14072, F14097, F14128, F14269, F14314.

**Auction Date: 18.12.2023 - ASHOK NAGAR-CROSS ROAD:** F10250, F10286, F10297, F10480, F10513, F10536, F10968, F11123. **BALKAMPET:** F12117, F12293, F12385, F12507, F12533, F12536, F12546, F12563, F12568, F12617, F12687, F12759, F12795, F12803, F12825, F12891, F13588, F13660, F13719, F13720, F8221, F8814, F8836, F8987, F8988, F8994, F8995, F9004, F9012, F9014, F9015. **BANJARAHILLS:** F17381, F17498, F17514, F17609, F17651, F17736, F17780, F17784, F17846, F18480. **BARKATPURA-MAIN ROAD:** F5747, F5841, F5844, F5849, F7638, F7725, F7837. **CHANDRAYENGUTTA-HYDERABAD:** F17124, F17278, F17363, F17384, F17509, F17563, F17564, F17627, F17715, F17812, F18473, F18503, F18641. **DILSUKHNAGER:** F25537, F25609, F25645, F25685, F25693, F25713, F25725, F25738, F25751, F25835, F25849. **ERRAGADDA:** F10922, F11180, F11192, F11319, F11370. **FALAKNUMA-HYDERABAD:** 1965000019, F17691, F17735, F17747, F17835, F17863, F17886, F17905, F17976, F17993, F18035, F18062, F18067, F18078, F18107, F18111, F18285, F18299, F18320, FLNM#292/T3-MG, FLNM#334/T5-MG, FLNM#340/T1-MG, FLNM#381/T1-MG, FLNM#441/T1-MG, FLNM#481/T-MG, FLNM#485/T-MG, FLNM#50/T1-MG, FLNM#605-MG, FLNM#654-MG. **GAZI-E-MILLATH COLONY-HYDERABAD:** F18640, F19799, F19862, F19931, F20003, F20032, F20081, F20270, F20274, F20292, F20430, F20448, F20539, F20567, F20688, F20703, F20889, F21005, F21007, F21041, F21045, F21156, F21157, F21162. **HUSSAINI ALAM-HYDERABAD:** F3432, F3470, F3471, F3587, F3617, F4600, F7994, F8167, F8169, F8239, F8273, F8353, F8362. **HYDERABAD-BIBI BAZAR:** F12232, F12291, F12387, F12429, F12528, F12529, F12581, F12701, F12722, F12738, F12770, F12793, F12839, F12868, F12903, F12913, F12920, F4754, F5305. **HYDERABAD-CHIRAGALI LANE:** F6472, F7470, F7552, F7590, F7633, F7708. **HYDERABAD-DABEERPURA CROSS ROAD:** F16936, F18471, F18811, F19013, F19081, F19085, F19086, F19168, F19230, F19258, F19315, F19367, F19391, F19392, F19444, F19461, F19467, F19507, F19517, F19527, F19553, F19586, F19651, F19662, F19678, F19710. **HYDERABAD-KOTI BUS STAND:** F11964, F14717, F14798, F14824, F14995, F14996, F15052, F15144, F15145, F15170, F15185, F15186, F16217, F16245. **HYDERABAD:** F11603, F20942, F21146, F21257. **KHAIRATHABAD-CHINTAL BASTHI:** F12638, F19724, F22493, F22496, F22501, F22540, F22580, F22602, F22653, F22832, F22931, F23037, F23044, F23069, F23073, F23153, F23154, F23156, F23179, F23212, F23248, F23249, F23262, F23330, F23334, F23344, F23356, F23417, F23427, F23428, F23463, F23473, F23563, F23585, F23630, F23635, F23638, F23643, F23648, F23684, F23727, F25304. **LAL DARWAZA:** F14104, F14526, F15686, F26096, F33935, F34475, F34521, F34611, F34634, F34652, F34762, F34836, F34838, F34884, F34979, F34984, F35134, F35168, F35186, F35345, F35356, F35407, F35535, F35593, F35599, F35639, F35654, F35775, F35803, F35814, F35973, F36000, F36006, F36030, F36033, F36042, F36089, F36128, F36129, F36204, F36248, F36260, F36266, F36281, F36337, F36404, F36413, F36440, F36473, F36530, F36544, F36545, F36607, F38941. **MOOSAPET-HYDERABAD:** F111, F133, F150, F159, F21, F23, F24, F25, F4, F4202, F4211, F4225, F4349, F4353, F4368, F4507, F4520, F4522, F4567, F4575, F4679, F4682, F4683, F4684, F4729, F50, F64, F708, F80, F9, F94. **RING ROAD - MOGHAL KA NALA:** F392, F492, F528, F603, F614, F621, F645. **S.R.NAGAR:** F43986, F54834, F54926, F54991, F55045, F55133, F55354, F55400, F55404, F55411, F55519, F55520, F55537, F55550, F55581, F55587, F55597, F55615, F55626, F55637, F55650, F55687, F55718, F55735, F55781, F55824, F55845, F55864, F55879, F55896, F55910, F55914, F55915, F55927, F55941, F55965, F56020, F56030, F56036, F56055, F56057, F56058, F56059, F56060, F56094, F56097, F56100, F56114, F56126, F56138, F56162, F57123, F57289, F57524, F57598. **SHAIKPET-BANJARAHILLS:** 1430000093, F19110, F24684, F27317, F27748, F27759, F27768, F27820, F27829, F27833, F27857, F27863, F27948, F27961, F28002, F28057, F28059, F28093, F28136, F28236, F28241, F28272, F28288, F28306, F28307, F28312, F28406, F28407, F28502, F28518, F28528, F28545, F28569, F28579, F28592, F28600, F28646, F28700, F28701, F28750, F28779, F28788, F28825, F28830, F28850, F28877, F28916, F28937, F28957, F28985, F28996, F28997, F29003, F29005, F29010, F29038, F29040, F29065, F29096, F29139. **SHALIBANDA-MAIN ROAD:** F3712, F3838, F4007, F4015, F4059, F4128, F4365, F4366, F4851, F6062, F6136, F7108, F8239, F8277, F8525, F9227, F9259, F9344, F9397, F9481, F9530, F9649, F9660, F9702, F9807, F9849. **SHIVAM ROAD(HYDERABAD):** F18931, F19020, F19058, F19153, F19165, F19168, F19210, F19257, F19278, F19291, F19312. **SULTAN BAZAR - HYDERABAD:** F6292, F6758, F6800, F6804, F6834, F6858, F6908, F6943, F6954, F7028, F7048, F7061, F7562. **SYED ALI CHABUTRA-HYDERABAD:** F14478, F14662, F14899, F14904, F14912, F14940, F14982, F15040, F15067, F15204, F15205, F15259, F16230, F7746. **TILAKNAGAR:** F10746, F12281, F14183, F16019, F16035, F16100, F16122, F16283, F16286, F16345, F16390, F16485, F16512, F16516, F16576, F16580, F16693, F16727, F16743, F16780, F16787, F16798, F16827, F16866, F16882, F16931, F16935, F16947, F16967, F16998, F17886.

వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 29.12.2023 & 30.12.2023 ఉ.10.00 గం. లకు Muthoot FinCorp Ltd., First Floor, Sai Towers, H no: 9-10, Sai Towers, Konark Theatre Road, Lalitha Nagar, Dilsukh Nagar, Hyderabad, Telangana, 500060 లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డు, ప్యాన్ కార్డుని చూపించాలి. వేలంపాట పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి.

ముథూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్

# కేసీఆర్ పరిస్థితికి బాధపడ్డా : త్వరగా కోలుకోవాలని ప్రధాని మోడీ ట్వీట్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెల్లవారుజామున రెండు గంటల సమయంలో ఇంట్లో కాలు జారి పడిపోయారు. దీంతో స్వల్ప గాయమైన ఆయనను యశోదా ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ డాక్టర్లు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. అయితే ప్రాథమిక పరిశీలన అనంతరం డాక్టర్లు రెండు రోజుల్లో కేసీఆర్ ను డిశ్చార్జ్ చేసే అవకాశం ఉందని చెప్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ సహా పలువురు కేసీఆర్ ఆరోగ్యంపై స్పందిస్తున్నారు. కేసీఆర్ కాలు జారి పడటంతో తుంటి ఫ్రాక్చర్ అయినట్లు వైద్యులు పేర్కొన్నారు. తాజాగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత గత మూడు రోజులుగా కేసీఆర్ తన ఇంటి వద్ద ప్రజలను కలుస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజా ఘటన చోటు చేసుకుంది. దీనిపై స్పందించిన ప్రధాని మోడీ, కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ మాజీ సీఎం శ్రీ కేసీఆర్గారికి గాయం అయ్యిందని తెలిసి చాలా బాధపడ్డాను. ఆయన త్వరగా కోలుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థిస్తున్నాను అని ప్రధాని మోడీ ఎక్స్ లో తెలిపారు. మోడీతో పాటు పలువురు ప్రాంతీయ, జాతీయ పార్టీల నేతలు కూడా కేసీఆర్ త్వరగా కోలుకోవాలని కోరుతూ స్పందిస్తున్నారు. మరోవైపు కేసీఆర్ చికిత్స తీసుకుంటున్న యశోద ఆస్పత్రి వద్ద భద్రత పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు.

## ప్రధాని మోడీని ఎవరూ భయపెట్టలేరు



● రష్యా అధ్యక్షుడు పుతిన్ ● ప్రజా ప్రయోజనాల కోసం మోడీ కఠిన నిర్ణయాలకు వెనుకాడరన్న పుతిన్ ● మోడీ శైలి తననూ ఒక్కోసారి ఆశ్చర్యపరుస్తుందని వ్యాఖ్య
● జాతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవలసిందని మోడీని ఎవరూ ఒత్తడి చేయలేరని వ్యాఖ్య

మాస్కో : భారత ప్రధాని నరేంద్ర మోడీపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మరొక సారి ప్రశంసల వర్షం కురిపించారు. ప్రజా ప్రయోజనాల కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకునేందుకు మోడీ వెనుకాడరని పుతిన్ వ్యాఖ్యానించారు. ఉభయ దేశాల మధ్య అన్ని రంగాల్లో బలోపేతం అవుతున్న సంబంధాల గురించి పుతిన్ ఒక చర్చ కార్యక్రమంలో మాట్లాడారు. ఇందుకు సంబంధించిన వీడియోను రష్యా ప్రభుత్వ టెలివిజన్ ఆర్టీ న్యూస్ నెట్టింట పంచుకుంది. జాతీయ భద్రత విషయంలో మోడీ నిక్కచ్చిగా వ్యవహరిస్తున్న తీరు తనకు ఆశ్చర్యం కలిగిస్తుందని పుతిన్ పేర్కొన్నారు. 'నిజం చెప్పాలంటే ఒక్కోసారి నేను కూడా మోడీ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తీసుకునే నిర్ణయాలు చూసి ఆశ్చర్యపోతుంటా' అని పుతిన్ తెలిపారు. 'జాతి, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమైన నిర్ణయాలు తీసుకోవాలంటూ మోడీని ఎవరు బలవంతం పెట్టలేరు, బెదరించలేరు. అయితే, ఆయనపై అటువంటి ఒత్తిడులు ఉన్నాయని మాత్రం నాకు తెలుసు' అని పుతిన్ చెప్పారు. కాగా, గత నెలలో వర్చువ్ జీ20 సమ్మిట్‌లో కూడా పుతిన్ మోడీని పొగడ్తల్లో ముంచెత్తారు.

## అంతకు మించిన తృప్తి ఏముంటుంది?

### ప్రజా దర్బార్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సీఎంగా గురువారం పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం రేవంత్ రెడ్డి పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. అందులో ప్రధానమైనది 'ప్రజాదర్బార్' ప్రగతి భవన్ పేరును 'జ్యోతిబాపూలే ప్రజా భవన్'గా మార్చి తమ సమస్యలను తెలపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానే ప్రజా దర్బార్ నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం జ్యోతిబాపూలే ప్రజా భవన్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు.
ఈ నేపథ్యంలో 'ప్రజాదర్బార్' జరిగిన తీరుపై సీఎం ఆసక్తికర ట్వీట్ చేశారు. జనం కష్టాలు వింటూ కన్నీళ్లు తుడుస్తూ తొలి ప్రజా దర్బార్ సాగింది. జనం నుంచి ఎదిగి ఆ జనం గుండె చప్పుడు విని, వాళ్ల సేవకుడిగా సహాయం చేసే అవకాశం రావడానికి మించిన తృాప్తి ఏముంటుంది.' అని ఆయన ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. దీంతో పాటు ప్రజాదర్బార్ లో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తోన్న వీడియోను షేర్ చేశారు.

## కేసీఆర్ గారూ! మీరు సమాధానం చెప్పి తీరాల్సిందే

● కాంగ్రెస్ ప్రభుత్వం నిలవదని బీఆర్ఎస్ నేతలు అంటున్నారన్న విజయశాంతి ● ఈ మాటలను వెనక నుంచి కేసీఆరే చెప్పిస్తున్నారని విమర్శ ● ఈ వ్యాఖ్యలు ఎందుకు చేస్తున్నారో తెలంగాణ సమాజానికి చెప్పాలని డిమాండ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేసీఆర్ ను కలిసి బయటకొస్తున్న కొందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల కన్నా ఎక్కువ కాలం ఉండదని... మళ్లీ మేమే వస్తాం అని మాట్లాడుతున్నారని, వారితో కేసీఆర్ అలా మాట్లాడిస్తున్నారని కాంగ్రెస్ నాయకురాలు విజయశాంతి విమర్శించారు. అధికార స్వార్థం, అహంకారం, దోపిడీ, దుర్మార్గ నియంతృాఎత్వ వ్యవస్థలు ప్రజాస్వామ్య పరిణామాలను సహజంగా వ్యతిరేకిస్తాయని అన్నారు. ఈ ఒకనాటి టీఆర్ఎస్కు 2014లో 63 స్థానాలు వచ్చాయని... ఇప్పటి కాంగ్రెస్ కన్నా అవి తక్కువ స్థానాలని విజయశాంతి చెప్పారు. ఆ టీఆర్ఎస్... ఇప్పటి బీఆర్ఎస్ 10 సంవత్సరాలు ప్రభుత్వం నడిపించినప్పుడు, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నడవదని ప్రశ్నించారు. అంటే, బీఆర్ఎస్ నేతల ప్రకటన వెనుక... ప్రజలు ఎన్నుకున్న ప్రజాస్వామ్య హననానికి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చడానికి జరుగుతున్న ప్రయత్నానికి, ఆ వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నేతలు, వారి వెనుకున్న కేసీఆర్ గారు తెలంగాణ సమాజానికి తప్పక సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ గారూ... మీరు ప్రజాస్వామ్యవాది అయినట్టయితే మీ పార్టీ నేతలు చేసిన పై ప్రకటన తప్పు అని చెప్పండి... మీపై ఆ బాధ్యత ఉంది అని చెప్పారు.

## 3 రాష్ట్రాల సీఎంల ఎంపికకు

# బీజేపీ కసరత్తు



● సీఎం పదవికి ఎక్కువ మంది పోటీ
● ప్రతి రాష్ట్రానికి ముగ్గురు పరిశీలకుల నియామకం ● మధ్య ప్రదేశ్ పరిశీలకుల్లో కే లక్ష్మణ్‌కు స్థానం ● రాజస్థాన్ బృందంలో రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ : మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో బంపర్ మెజారిటీతో గెలిచిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆ రాష్ట్రాల్లో ముఖ్యమంత్రుల ఎంపికకు కసరత్తు ముమ్మరం చేసింది. సీఎంల ఎంపిక కోసం ప్రత్యేకంగా ఒక్కో రాష్ట్రానికి ముగ్గురు చొప్పున పరిశీలకులను నియమించింది. రాజస్థాన్‌కు, మధ్య ప్రదేశ్‌కు ఛతీస్‌గఢ్‌కు ముగ్గురు చొప్పున మంత్రులు, సీఎంతో కూడిన పరిశీలన బృందాన్ని నియమించింది. మూడు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి పదవి కోసం ఎక్కువ మంది పోటీ పడుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సీఎం అభ్యర్థి పేరు ప్రకటించకుండానే బీజేపీ ఎన్నికల్లో పోటీ చేసింది. ఆయా రాష్ట్రాల్లో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో పరిశీలకులు సమావేశమై సీఎం అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి. ఇక మూడు రాష్ట్రాలకు సంబంధించి కొత్తగా ఎన్నిక కానున్న శాసనసభా పక్ష నేతలు ఆయా రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా వ్యవహరించనున్నారు.

**రాజస్థాన్ సీఎం ఎంపికకు పరిశీలకులు** : సరోజ్ పాండే, వినోద్ తావడే, రాజ్‌నాథ్ సింగ్.

**మధ్య ప్రదేశ్ సీఎం ఎంపికకు పరిశీలకులు** : కే లక్ష్మణ్, ఆశా లక్రా, మనోహర్ లాల్ ఖట్టర్.

**ఛత్తీస్‌గఢ్ సీఎం ఎంపికకు పరిశీలకులు** : అర్జున్ ముండా, సర్బానంద సోనోవాల్, దుష్యంత్ కుమార్ గౌతమ్.

**అగ్రనేతలతో మంతనాలు**

ఇది ఇలా ఉంటే ఇప్పటికే మూడు రాష్ట్రాల్లో సీఎం రేసులో ఉన్న పలువురు నేతలు పార్టీ అగ్ర నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే ఆ జాబితాలో ముందు ఉన్నారు. శుక్రవారం ఆమె బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాతో పాటు హోమ్ శాఖ మంత్రి అమిత్ షానూ కలిశారు. రాజేతో పాటు ఇతర ముఖ్య నేతలు మహత్ బాలక్‌నాథ్, దియా కుమారి, రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ కూడా రాజస్థాన్ సీఎం పదవి కోసం పోటీ పడుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

**ఓబీసీ లేదా గిరిజన నాయకుడికి పగ్గాలు?**

ఛత్తీస్‌గఢ్‌లో ఓబీసీ లేదా గిరిజన నాయకుడికి ముఖ్యమంత్రి పగ్గాలు అప్పగించాలని బీజేపీ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు అరుణ్ సావో, ఎస్టీ నేతలు లతా ఉసెండి, గోమతి సాయి, రేణుకా సింగ్ వంటి వారు కూడా సీఎం పదవి కోసం యత్నిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**సీఎంగా శివరాజ్కు మరో చాన్స్ దక్కేనా?**

మధ్య ప్రదేశ్‌లో 'మామా'గా పేరొందిన రాష్ట్ర ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించకుండానే ఎన్నికలకు వెళ్లింది బీజేపీ హైకమాండ్. ఎందుకో ఆయనపై అసంతృప్తితో ఉన్నట్లు ప్రజల్లో అనుమానం వచ్చేలా సంకేతాలు ఇచ్చింది. ఈ క్రమంలోనే ఆయనపై కొన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారని, ఆయన ఈ ఎన్నికల్లో ఓటమి పాలవుతారనే వార్తలు కూడా వచ్చాయి. అయినా సరే వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ భారీ మెజారిటీతో మరోసారి గెలుపొందారు చౌహాన్. ఇటీవలే విడుదలైన ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 150 పైగా సీట్లు సాధించింది. త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. అన్ని రాష్ట్రాల్లో వలెనే ఇక్కడ కూడా సీఎం కుర్చీ కోసం కేంద్ర మంత్రులు నరేంద్ర తోమర్, జ్యోతిరాదిత్య సింధియా కూడా పోటీ పడుతున్నారు. అయితే, సుదీర్ఘ కాలంగా సీఎంగా సేవలు అందిస్తున్న శివరాజ్‌కే ఈసారి కూడా ముఖ్యమంత్రి పగ్గాలు అప్పజెప్తారా లేదా వేరే వారికి అవకాశం ఇస్తారా అన్నది చర్చనీయంగా మారింది.

# నేడు అసెంబ్లీ సమావేశం

### ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించనున్న ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : తెలంగాణ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ తాజాగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం తెలంగాణ అసెంబ్లీ తొలిసారి సమావేశం కాబోతోంది. ఈ నెల తొమ్మిదో తేదీన ఉదయం జరిగే అసెంబ్లీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు అంతా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ ప్రత్యేక అసెంబ్లీ భేటీకి ప్రొటెం స్పీకర్ గా ఎంఐఎం సీనియర్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ వ్యవహరించబోతున్నారు.తెలంగాణ అసెంబ్లీలో మొత్తం 119 సీట్లు ఉన్నాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 64 స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ 39 సీట్లలో గెలిచింది. బీజేపీ 8 సీట్లలోనూ, ఎంఐఎం 7 సీట్లలోనూ, సీపీఐ ఒక సీటులోనూ గెలిచాయి. ఈ నేపథ్యంలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం వీరు ప్రమాణస్వీకారం చేసిన తర్వాత స్పీకర్, డిప్యూటీ స్పీకర్ల ఎన్నిక ఉంటుంది. అనంతరం విపక్ష నేత, ఉపనేత, ప్రభుత్వ విప్ ల ఎంపిక తంతు పూర్తి చేస్తారు.కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల్లో మాజీ సీఎం కేసీఆర్ ప్రస్తుతం కాలు విరగడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాబట్టి అసెంబ్లీ భేటీకి గైర్హాజరు అవుతారు. మిగతా ఎమ్మెల్యేలంతా ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. మరోవైపు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ను కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసింది. దీంతో ఆయన ఎన్నిక లాంఛనమే కానుంది. డిప్యూటీ స్పీకర్ గా ఎవరిని ఎంపిక చేస్తారో అనే విషయమై ఆసక్తి నెలకొంది. అలాగే విపక్ష నేతగా కేసీఆర్ ఈసారి ఉండే అవకాశాలు లేవని తెలుస్తోంది. ఆయనకు బదులుగా కేటీఆర్, హరీష్ లలో ఎవరుంటారనేది కూడా ఉత్కంఠ రేవుతోంది. వాస్తవానికి గడ్డం ప్రసాద్ కుమార్ మంత్రి పదవిని ఆశించారు .అయితే మంత్రి పదవులకు గట్టి పోటీ ఉండడంతో సీనియర్ ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి అయిన గడ్డం ప్రసాద్ కుమార్ ను స్పీకర్ గా ఎంపిక చేయాలని అధిష్టాన వర్గం నిర్ణయించింది. దీంతో మంత్రులను ప్రకటించినప్పుడే స్పీకర్ పేరు కూడా ఖరారు చేశారు . ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ ఆదేశాలు జార్ చేశారు.

### అక్బరుద్దీన్ ప్రొటెం స్పీకర్‌గా ఉంటే నేను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసేది లేదు



ప్రొటెం స్పీకర్గా మజ్లిస్ పార్టీ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ను నియమిస్తే తాను ప్రమాణ స్వీకారం చేసేది లేదని గోషామహల్ నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్ స్పష్టం చేశారు. అక్బరుద్దీన్ను తెలంగాణ శాసనసభకు ప్రొటెం స్పీకర్గా నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజాసింగ్ మాట్లాడుతూ... అక్బరుద్దీన్ ప్రొటెం స్పీకర్గా ఉంటే తాను అంగీకరించేది లేదని, అసెంబ్లీకి పూర్తిస్థాయి స్పీకర్ వచ్చాకే తాను ప్రమాణ స్వీకారం చేస్తానని తెలిపారు. 2018లోనూ రాజాసింగ్... ప్రొటెం స్పీకర్గా మజ్లిస్ ఎమ్మెల్యే ముంతాజ్ ఖాన్ వ్యవహరించినప్పుడు ఇలాగే ప్రకటించారు. ఆ తర్వాత అసెంబ్లీకి పూర్తిస్థాయి స్పీకర్‌గా పోచారం శ్రీనివాస్ రెడ్డి వచ్చాకే ఎమ్మెల్యేగా బాధ్యతలు తీసుకున్నారు.

# సమైక్యాంధ్ర పాలన కంటే కేసీఆర్ పాలన దారుణంగా సాగింది

● కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి ● విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలపై వాస్తవాలను ప్రభుత్వం వెలికి తీయడంపై హర్షం
● కేసీఆర్ పాలనలో రాష్ట్ర అప్పు రూ.6 లక్షల కోట్లకు దాటిందని విమర్శలు
● కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి కేసీఆర్ బాధ్యుడని వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:మేడిగడ్డ ప్రాజెక్టు అక్రమాలపై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని, బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు భావిస్తున్నారని కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి అన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలపై వాస్తవాలను ప్రభుత్వం వెలికి తీయడంపై హర్షం వ్యక్తమవుతోందన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... వాస్తవాలను ప్రజలకు తెలియ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. మహారాష్ట్రతో ఒప్పందం ఉన్నందున తుమ్మిడిహట్టి దగ్గర బ్యారేజీ నిర్మాణం చేయాలన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర బ్యారేజీ నిర్మాణం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాలన సమైక్యాంధ్ర పాలన కంటే దారుణంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర అప్పు రూ.6 లక్షల కోట్లకు దాటిందని మండిపడ్డారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక లోపాలు, నిర్మాణ లోపాలు ఉన్నట్లు కేంద్ర జలశక్తి శాఖ చెప్పిందని, ఆ ప్రాజెక్టు అనుమతి కూడా లేదన్నారు. కేసీఆర్ పాలనలో ఈ కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షా ఇరవై వేల కోట్ల రూపాయల భారం పడిందని ఆరోపించారు. ఈ ప్రాజెక్ట్ విషయంలో అన్ని రకాల అవినీతికి కేసీఆరే బాధ్యుడన్నారు. ప్రాజెక్టి సీడబ్ల్యూసీ అనుమతి కూడా లేదని కేంద్రం చెబుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో నిజంగా తెలంగాణ వచ్చినట్లైందన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణంపై సోనియాగాంధీ పుట్టినరోజు నుంచి అమలుకు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు.

## నాలుగు రాష్ట్రాల్లో భూప్రకంపనలు

● తమిళనాడు, కర్నాటక, గుజరాత్, మేఘాలయ రాష్ట్రాల్లో ప్రకంపనలు
● వివరాలు తెలిపిన నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ



న్యూఢిల్లీ : భారత్ నలు మూలలా శుక్రవారం భూమి కంపించింది. ఆగ్నేయంలో తమిళనాడు, నైరుతిలో కర్నాటక, వాయవ్యంలో గుజరాత్, ఈశాన్యాన మేఘాలయ రాష్ట్రాల్లో శుక్రవారం భూప్రకంపనలు వచ్చాయి. మొదట కర్నాటకలో ఉదయం 6.52 గంటలకు భూమి కంపించింది. రాష్ట్రంలోని విజయపురలో ప్రకంపనలు రావడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. రిక్టర్ స్కేలుపై 3.1 తీవ్రత నమోదైంది. ఆ తరువాత మరి 45 నిమిషాల వ్యవధిలో తమిళ నాడులోని చెంగల్పట్టులో భూకంపం చోటు చేసుకుంది. ఇక్కడ 3.2 తీవ్రతతో ప్రకంపనలు వచ్చా యి. అనంతరం మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌లో ఉదయం 8.46 గంటలకు భూకంపం రాగా, ఉదయం 9 గంటలకు గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో ప్రకంపనలు సంభవించాయి. షిల్లాంగ్‌లో 3.8 తీవ్రత నమోదైంది. ఈ మేరకు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ వివరాలు తెలిపింది.

## మిజోరంలో కొలువు తీరిన కొత్త ప్రభుత్వం

### 9వ సీఎంగా లాల్‌దుహోమా ప్రమాణ స్వీకారం



ఐజ్వాల్ : ఈశాన్య రాష్ట్రం మిజోరం నూతన ముఖ్యమంత్రిగా 'జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ (జడ్‌పిఎం)' పార్టీ అధ్యక్షుడు లాల్‌దుహోమా శుక్రవారం ప్రమాణం స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు ఐజ్వాల్‌లోని రాజ్ భవన్ కాంప్లెక్స్‌లో ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. లాల్‌దుహోమాతో పాటు ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారిలో 11 మంది జడ్పీఎం నేతలతో మంత్రులుగా ప్రమాణం చేయించారు గవర్నర్. కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి మాజీ సీఎం జొరాంథంగా కూడా హాజరయ్యారు. ఎంఎన్ఎఫ్ శాసనసభా పక్ష నేత లాల్‌చందమా రాల్టేతో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మరో మాజీ ముఖ్యమంత్రి లాల్ థన్హావ్లా కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక జడ్పీఎం పార్టీ నాయకుడిగా లాల్‌దుహోమాను, ఉపాధ్యక్షుడిగా కె. సప్దంగను మంగళవారం ఎన్నుకున్నారు పార్టీ నేతలు. 2017లో రాజకీయ పార్టీగా నమోదైన జడ్‌పిఎం 2018 ఎన్నికలలో 8 స్థానాలు కైవసం చేసుకుంది. ఇప్పుడు ఆ సంఖ్యను 27కు పెంచుకుని స్పష్టమైన మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. మిజోరంలో ప్రభుత్వం ఏర్పాటుకు 21 సీట్లు అవసరం. 2018 ఎన్నికల్లో 26 సీట్లు గెలుచుకున్న మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్) ఈసారి కేవలం 10 సీట్లకే పరిమితమైంది. తద్వారా అధికార ఎంఎన్ఎఫ్ సాగించిన ఐదేళ్ల పాలనకు ముగింపు పలికినట్లు అయింది. ఇక గత ఎన్నికల్లో కాంగ్రెస్ 5 చోట్ల గెలవగా బీజేపీ ఒక సీటు మాత్రమే దక్కించుకుంది. మిజోరంలో నవంబర్ 7న పోలింగ్ నిర్వహించారు. ఇందులో 80 శాతం మంది తమ వోటు హక్కు వినియోగించుకున్నారు. 18 మంది మహిళలతో పాటు మొత్తం 174 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. జడ్‌పీఎం, ఎంఎన్ఎఫ్, కాంగ్రెస్ 40 స్థానాల్లో పోటీ చేయగా, బీజేపీ 23 స్థానాల్లో మాత్రమే తమ అభ్యర్థులను ఎన్నికల్లో నిలబెట్టింది. ఈసారి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తొలిసారి నాలుగు స్థానాల్లో అభ్యర్థులను దింపగా ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. కాగా, మిజోరంలో ఈసారి రికార్డు స్థాయిలో 77 శాతం పోలింగ్ నమోదైంది.

**2023లో పార్టీలు గెలిచిన సీట్లు**

**పార్టీ సీట్లు** : జడ్‌పిఎం 27, ఎంఎన్ఎఫ్ 10, బిజేపి 2, కాంగ్రెస్ 1.

## తిరుమల సమాచారం

### తిరుమలకు చేరుకున్న లాలూ ప్రసాద్ యాదవ్



తిరుమల మేజర్ న్యూస్ : శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం రాష్ట్రీయ జనతాదళ్ అధ్యక్షులు బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబ సమేతంగా తిరుమలకు విచ్చేశారు. వీరికి స్థానిక పద్మావతి అతిథి భవనాల వద్ద రిసెప్షన్ ఓఎస్డి రామకృాఎష్ణ స్వాగతం పలికి వసతి ఏర్పాట్లను చేపట్టారు. రాత్రి తిరుమలలో బస చేసి శనివారం ఉదయం స్వామివారిని దర్శించుకొనున్నారు. ఆయనతోపాటు తనయుడు బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ కూడా ఉన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ బీహార్ రాష్ట్రం కు ఏడు సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా, కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా విధులు నిర్వహించారు.

## శ్రీవారి ఆశీస్సులతో హ్యాట్రిక్ విజయం

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



తిరుమల మేజర్ న్యూస్ : శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర పటాన్ చెరువు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో పటాన్ చెరువు నియోజకవర్గం నుంచి శాసనసభ్యులుగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మా నియోజకవర్గ ప్రజల ఆశీస్సుల తో హ్యాట్రిక్ విజయం అందించిన ప్రజలకు కృాఎతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారపక్షంలో మేము ప్రతిపక్షంలో ప్రజా సమస్యల పరిష్కరిస్తాన్ అన్నారు. అధికార పార్టీకి తమ వంతు సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయన్నారు

## సోనియా బర్త్ డే సెంటిమెంట్

● ఒకే రోజు కాంగ్రెస్ గ్యారంటీల అమలు, అసెంబ్లీ సమావేశం ● మంత్రివర్గ విస్తరణ సైతం జరిగే ఛాన్స్ ● మరో ఆరుగురికి అవకాశం ● హైకమాండ్‌తో సీఎం రేవంత్ మంత్రాంగం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఢిల్లీ వెళ్లారు. కొత్తగా మంత్రివర్గంలో తీసుకొనే వారి అంశంతో పాటుగా 11 మంది మంత్రుల శాఖలపై కాంగ్రెస్ పెద్దలతో రేవంత్ చర్చించనున్నట్లు తెలుస్తోంది. 11 మంది మంత్రుల శాఖలపై ఢిల్లీ పర్యటన అనంతరం స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈనెల తొమ్మిదవ తేదీన శనివారం మంత్రి వర్గ విస్తరణకు ఛాన్స్ ఉందని చెబుతున్నారు.తెలంగాణ కేబినెట్ లో 18 మందికి అవకాశం ఉంది. ఇప్పటికే సీఎంతో సహా 12 మంది ఉన్నారు. మరో ఆరుగురి నియమాకం పైన ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం. కొత్త స్పీకర్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ప్రొటెం స్పీకర్ గా ఖరారైన అక్బరుద్దీన్ కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అదే విధంగా కాంగ్రెస్ హామీ ఇచ్చిన గ్యారెంటీ పథకాల్లో రెండు స్కీంలను సోనియా జన్మదినం సందర్భంగా ప్రారంభించనున్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 10 లక్షల రూపాయలకు ఆరోగ్య శ్రీ పెంపు అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇదే సమయంలో రేవంత్ రెడ్డి పూర్తి స్థాయి ప్రభుత్వం ఏర్పాటు కావాలని కోరుకుంటున్నారు.సోనియా జన్మదినం నాడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని గతంలోనే రేవంత్ చెప్పుకొచ్చారు. అయితే, 7వ తేదీన సీఎం గా రేవంత్ ,మరో 11 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేసారు. ఇక, ఈ నెల 9న పూర్తి స్థాయి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఢిల్లీలో పార్టీ పెద్దలతో చర్చించి,మిగిలిన ఆరుగురు మంత్రులకు ఆమోదం తీసుకోవటంతో పాటుగా మంత్రుల శాఖలను ప్రకటించనున్నారు.

నిజామాబాద్, అదిలాబాద్, హైదరాబాద్ జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాల్సి ఉంది. ఉమ్మడి రంగారెడ్డి నుంచి స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్ పేరు దాదావు ఖరారు అయ్యింది. అదే విధంగా ముస్లిం మైనార్టీ వర్గం నుంచి షబ్బీర్ అలీకి స్థానం ఖాయమని ప్రచారం సాగుతోంది. హైదరాబాద్ నుంచి మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ను ఎంపిక చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# పంట నష్టపోయిన ప్రతి రైతుని ఆదుకుంటా

● నాలుగైదు రోజుల్లో నష్టపరిహారం అందేలా చర్యలు ● సచివాలయం, వాలంటీర్ వ్యవస్థతో ఎంతో మేలు ● తుపాను ప్రభావిత తిరుపతి జిల్లాల్లో సీఎం వైఎస్ జగన్ క్షేత్రస్థాయి పర్యటన ● బాధితులు, రైతులను నేరుగా కలిసి వారితో మాట్లాడి భరోసా కల్పించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి



అమరావతి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : తుపాను ప్రభావిత ప్రాంతాల పర్యటనకు బయలుదేరిన సీఎం వైఎస్ జగన్ ముందుగా తిరుపతి చేరుకున్నారు, అక్కడినుంచి హెలికాప్టర్ ఏరియల్ వ్యూలో తుపాను నష్టంపై తిరుపతి జిల్లా కలెక్టర్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు, కోట మండలం విద్యానగర్ కు చేరుకున్న సీఎంకు అక్కడి సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు, విద్యానగర్ హెలిప్యాడ్ నుంచి నేరుగా బాలిరెడ్డిపాళెం-గంగన్నపాళెం మధ్యలో స్వర్ణముఖి నదికి గండిపడిన ప్రాంతాలను పరిశీలించారు, నష్టపోయిన పంటలను పరిశీలించారు, రైతుల ఆవేదనను స్వయంగా విని చలించిపోయారు, అక్కడి నుంచి బాలిరెడ్డిపాళెం చేరుకుని తుపాను బాధితులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. అందరితో మాట్లాడి వారి సమస్యలు విన్న అనంతరం హెలిప్యాడ్ కు వెళుతూ కూడా మార్గమధ్యంలో పంట నష్టాన్ని పరిశీలించారు. నష్టపోయిన అన్నదాతలకు ఓదార్పునిచ్చారు. అనంతరం సీఎం జగన్ ఈ ప్రాంతంలో కురిసిన వర్షాలు, జిల్లాలో మొత్తం యావరేజ్తో పోల్చుకుంటే కూడా అందులో సగం ఈ నాలుగైదు రోజుల్లోనే కురిశాయి. దాదావు 40-60 సెంటీమీటర్ల వర్షం వచ్చిన పరిస్థితులు. మనందరికీ జరిగిన నష్టం, వచ్చిన కష్టం ఎవరైనా చెప్పడానికి కూడా సాధ్యపడనంత బాధ కలిగించే అంశాలే. దాదావు ఈ ప్రాంతంలో 92 రిలీఫ్ క్యాంపులను పెట్టాం. 8,364 మందిని రిలీఫ్ క్యాంపులకు షిఫ్ట్ చేయడం జరిగింది. దాదావు 60 వేల మందికి పైచిలుకు, వారికి రేషన్ బియ్యం 25 కేజీలు, కందిపప్పు, పామాయిల్ లీటరు, కేజీ ఆనియన్లు, బంగాళాదుంపలు.. ఇవన్నీ ఇవ్వడం జరిగిందని సీఎం జగన్ పేర్కొన్నారు.

సచివాలయం, వాలంటీర్ వ్యవస్థతో ఎంతో మేలు : ఏ రాష్ట్రంలో లేని వ్యవస్థ మన రాష్ట్రంలో ఒకటి ఉంది. అది వాలంటీర్ వ్యవస్థ, సచివాలయం వ్యవస్థ. ఈ వ్యవస్థ వల్ల ఎవరికి ఎక్కడ ఏ నష్టం జరిగినా ఎవరూ కంగారు పడాల్సిన పని లేదు. అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రతి ఒక్కరికీ భరోసా ఇస్తూ చెబుతున్నా. ఏ ఒక్కరికీ నష్టం జరగదు. నాకు నష్టం జరిగినా ఎదుటివాడికి వచ్చింది, నాకు రాలేదని అనుకోవాల్సిన పని లేదు. ప్రతి ఒక్కరికీ మంచి జరిగించే కార్యక్రమం జరుగుతుంది. డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. 62 వేల కుటుంబాలకు రేషన్ డిస్ట్రిబ్యూషన్ కిట్లు పంపిణీ చేస్తున్నాం. ప్రతి ఇంటికీ రూ.2,500 డబ్బులు ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది. దాని వల్ల మీ ఇళ్లలో నీళ్లు వచ్చిన వారికి, సామాన్లకు నష్టం జరిగిన వారికి, ఇబ్బందులు పడిన పరిస్థితుల్లో ఈ డబ్బుతో కాస్తో కూస్తో ఉపశమనం కలుగుతుంది. ఈరోజు మొదలు పెడితే మరో నాలుగు రోజుల్లో ప్రతి ఇంటికీ వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది వచ్చి ప్రతి ఇంట్లోనూ రూ.2,500 డబ్బులిచ్చే కార్యక్రమాలు చేసుకుంటూ పోతారు. రైతులను ఆదుకుంటా : పంట నష్టపోయిన పరిస్థితుల్లో ఏ ఒక్కరు ఉన్నా భయపడాల్సిన, బాధపడాల్సిన అవసరం లేదు. ఈ జిల్లాల్లో స్టాండింగ్ క్రాప్ లేదు కాబట్టి కాస్తో కూస్తో ఉపశమనం. ఎవరెవరు పంట వేశారో, నష్టపోయారో 80 శాతం సబ్సిడీతో సీడ్ ఇచ్చే కార్యక్రమం చేస్తాం. నాలుగైదు రోజుల్లో అన్నీ దగ్గరుండి కలెక్టర్లు పూర్తి చేశారు. ఈరోజు నుంచి వారం పట్టొచ్చు. ప్రతి ఒక్కరికీ జరగాల్సినమంచి జరుగుతుంది. కరెంటు చాలా ఫాస్టా రీస్టోర్ చేశారు. యంత్రాంగం అంతా ఇక్కడే పని చేస్తున్నారు. రెట్టించిన వేగంతో పని చేస్తున్నారు. టీమ్స్ ను మొబిలైజ్ చేస్తున్నారు. చాలా ప్రాంతాల్లో కరెంటు రీస్టోర్ అయ్యింది. కొన్ని కాలనీల్లో రీస్టోర్ కాని పరిస్థితి ఉంటే అవన్నీ డీటెయిల్స్ తీసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కలెక్టర్లు వాలంటీర్ల ద్వారా రీస్టోర్ అయ్యిందా అనే డీటెయిల్స్ తీసుకొని ప్రతి ఒక్కరికీ ఆ సమస్య లేకుండా చేస్తారు. అన్ని రకాలుగా ఈ ప్రభుత్వం మీకు తోడుగా ఉంటుందని మరోసారి మీకు తెలియజేస్తున్నా. ఇక్కడికి రాకముందు స్వర్ణముఖిలో జరిగిన బ్రీచ్ కారణంగా ఎలాంటి నష్టం జరిగిందో చూశాను. దానికి పర్మినెంట్ సొల్యూషన్ వెతకాలని చెప్పాను. హైలెవల్ బ్రిడ్జి కడితే బాగుంటుందని చెప్పారు. దాని కోసం రూ.30 కోట్లు ఖర్చవుతుందని చెప్పారు. హైలెవల్ బ్రిడ్జిని శాంక్షన్ చేస్తున్నా. రోడ్లు రిపేర్ చేసే కార్యక్రమాలు, టెంపరరీ పనులన్నీ మొదలు పెట్టి పునరుద్ధరణకు శ్రీకారం చుడతాం. రోడ్లు, ఆర్డబ్ల్యూఎస్, ఆర్అండ్బీ రోడ్లు, చిన్న చిన్న ట్యాంకుల రిపేరీ కోసం రూ.32 కోట్ల ప్రపోజల్స్ వచ్చాయి. యుద్ధ ప్రాతిపదికన మొదలు పెట్టించే కార్యక్రమాలు జరుగుతాయి. ఈ ప్రభుత్వం మీది అన్నది గుర్తు పెట్టుకోండి. ఈ ప్రభుత్వంలో ఏ ఒక్కరికైనా మంచే జరుగుతుంది తప్ప.. చెడు అనేది ఎప్పుడూ జరగదు. ఏ చిన్న సమస్య అయినా, వాళ్లకు రావాల్సింది రాని పరిస్థితి ఎక్కడైనా ఎవరికైనా ఉందంటే జగనన్నకు చెబుదాం 1902కు ఫోన్ కొట్టండి.. నా ఆఫీస్కే ఫోన్ వస్తుంది. అందరికీ అందించే కార్యక్రమం కలెక్టర్ బాధ్యతలు తీసుకుంటారు అని సీఎం జగన్ స్పష్టం చేశారు.



## ఘనంగా వివిటి వ్యవస్థాపకుడు ఛాన్సలర్
# డా జి. విశ్వనాథన్ 85వ జన్మదిన వేడుకలు

రక్తదాన శిబిరం ఏర్పాటు



తుళ్లూరు మేజర్ న్యూస్: విఐటి వ్యవస్థాపకుడు ఛాన్సలర్ డా జి. విశ్వనాథన్ 85వ జన్మదిన వేడుకలు శుక్రవారం విఐటి-ఎపి విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చూసారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని రక్తదానం చేసారు. అంతే కాకుండా విఐటి-ఎపి విశ్వవిద్యాలయం దత్తత గ్రామాలలోని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ఎక్సమ్ ప్యా డ్స్, జామెట్రీ బాక్స్ లను ప్రదానం చేసారు. ఈ రక్తదాన శిబిరాన్ని డాక్టర్. ఎస్వీ కోట రెడ్డి - ఉప కులపతి -వి ఐ టి - ఏ.పి యూనివర్సిటీ, డాక్టర్.వై. కిరణ్ కుమార్ - సూపరింటెండెంట్ గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్.వై.కిరణ్ కుమార్ - సూపరింటెండెంట్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మాట్లాడుతూ అనేక మంది ప్రాణాలను కాపాడడంలో రక్తదానం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. మరిన్ని రక్తదాన శిబిరాల ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. ఈ రక్తదాన కార్యక్రమంలో పాల్గొనేందుకు విద్యార్థులు , సిబ్బంది నుండి వచ్చినఉత్సాహభరితమైన స్పందన పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు.డాక్టర్ ఎస్.వి. కోటారెడ్డి వీఐటీ-ఏపీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ వి.ఐ.టి-ఏపీ విద్యార్థులు , సిబ్బంది నుండి వచ్చిన రక్తదానం స్పందన శిబిరం గుంటూరు ప్రభుత్వ వైద్యశాల లో చాలా మంది పేద రోగుల ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. వి ఐ టి-ఏపీ విశ్వవిద్యాలయం, డాక్టర్ జి. విశ్వనాథన్ -వ్యవస్థాపకుడు , ఛాన్సలర్ -వి ఐ టి, నేతృత్వంలో సమాజ శ్రేయస్సుకు తోడ్పడటానికి సామాజిక బాధ్యత పెంపొందించడానికి మరిన్ని కార్యక్రమాలను చేపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వీఐటీ-ఏపీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, డాక్టర్ ఖదీర్ పాషా, విద్యార్థి సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్, డాక్టర్ కే. సురేష్కుమార్, వైద్యాధికారి, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్) గుంటూరు, ఇంద్రగంటి సత్యనారాయణ శర్మ- డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ (డబ్ల్యూబీఓ ఆపరేషన్స్) హెచ్ఎడీఎఫ్సీ బ్యాంక్, విద్యార్థులు, సిబ్బం ది, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పుంజుకోనున్న రియల్ ఎస్టేట్ రంగం

రేవంత్ రెడ్డి రాకతో మరింతగా పురోగతి

● ఈ రంగంలో స్వయంగా అనుభవం సంపాదించిన ముఖ్యమంత్రి అంటున్న రియల్టర్లు ● తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఆకాశాన్నింటిన భూముల ధరలు ● అదే వేగం కొనసాగుతుందని అంచనా ● ఇప్పటికే నిర్దిష్టమైన భరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి ● పెట్టుబడులపై వ్యాపార దిగ్గజాల దృష్టి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రభుత్వం గద్దె దిగింది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ అంచనాల పై భిన్నాభిప్రాయాలు నెలకొన్నాయి. ఇప్పటికే తెలంగాణ సీఎం గా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి మంత్రివర్గం కొలువుదీరింది. తొలి క్యాబినెట్ భేటి కూడా నిర్వహించి పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. సీఎం గా బాధ్యతలు చేపట్టిన తొలినాడే దూకుడుగా నిర్ణయాలు తీసుకున్న రేవంత్ రెడ్డి హయాంలో హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం ఏవిధంగా ఉండబోతుంది? రేవంత్ రెడ్డి పాలన ప్రభావం రియల్ ఎస్టేట్ పై సానుకూలంగా ఉంటుందా? ప్రతికూలంగా ఉంటుందా? అన్నది ఇప్పుడు ప్రతి ఒక్కరిలోనూ చర్చనీయాంశంగా మారింది.గత పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం ఊహించని విధంగా ముందుకు వెళ్ళింది. గత పదేళ్లలో ఉద్యమ నాయకుడిగా పార్టీని ప్రారంభించి, రియల్ ఎస్టేట్ మీద ఏమాత్రం అనుభవం లేని కెసిఆర్ రియల్ ఎస్టేట్ రంగాన్ని కూడా దూకుడుగా ముందుకు వెళ్లేలా చేశారు. అంతేకాకుండా హైదరాబాదులోని భూముల ధరలు అమాంతం పెరిగేలా చేసి పక్క రాష్ట్రాల దృష్టిని ఆకర్షించారు. అయితే ఇప్పుడు తెలంగాణ సీఎం గా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత రియల్ ఎస్టేట్ రంగం మరింత వుంజుకుంటుందా? లేక చతికలబడుతుందా అన్నది అందరిలోనూ జరుగుతున్న చర్చ అనడంలో సందేహం లేదు. అయితే రేవంత్ రెడ్డికి మొదటి నుంచి రియల్ ఎస్టేట్ రంగంపై అవగాహన ఉండడంతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మరింత వుంజుకుంటుంది అని విశ్లేషకులు చెబుతున్నారు. రేవంత్ రెడ్డి అనగానే గుర్తొచ్చేది రియల్ ఎస్టేట్ అని, కోకాపేటలో గేటెడ్ కమ్యూనిటీ తాను కట్టానని, తనకు రియల్ ఎస్టేట్ రంగంలో అపారమైన అనుభవం ఉందని అనేకమార్లు రేవంత్ రెడ్డి చెప్పారు. తన వురోగతిలో రియల్ ఎస్టేట్ రంగం దోహదం చేసిందని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రత్యేకమైన దృష్టి సారిస్తానని, రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు కానివ్వరని చెబుతున్నారు, రియల్టర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అందనంత ఎత్తుకు చేరిన హైదరాబాద్ భూముల ధరలు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టడంతో భవిష్యత్తులో ఆకాశాన్ని తాకే అవకాశం ఉందని, ఇప్పుడు పెట్టుబడులు పెట్టుకున్నా పరవాలేదు అనే భావన వ్యక్తం అవుతుంది.



# అధర్మపాలనపై ధర్మంగా పోరాడుదాం

## రైతుల కష్టాలు జగన్ రెడ్డికి పట్టవా?

● ఉల్లిగడ్డకు, ఆలుగడ్డకు తేడా తెలియని వ్యక్తి సీఎంగా ఉండటం ప్రజల దౌర్భాగ్యం ● అధికార పక్షం బాధ్యతాయుతంగా ఉండాలి ● విపత్తు సమయంలో రైతులకు ఇచ్చే పరిహారం తగ్గించటం సిగ్గుచేటు ● నారా చంద్రబాబు నాయుడు

వేమూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : తుఫాన్ తో పంట నష్టపోయి రైతులు కన్నీరు పెడుతుంటే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బాధ్యతరాహిత్యంగా వ్యవహరించటం సిగ్గుచేటని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. గుంటూరు జిల్లా వేమూరు నియోజకవర్గం అమఎతలూరులో మిచౌంగ్ తుఫాన్ తో నష్టపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గంలో వరి, అరటి, మినుము, పెసలు వంటి పంటలు దెబ్బతిన్నాయి. 30 వేల ఎకరాల్లో 80 శాతం పంట నష్టం జరిగింది. వేమూరు నియోజకవర్గంలో 90 వేల ఎకరాల్లో పంట సాగుచేస్తే 90 శాతం పంట నష్టపోయారు. వరి అంతా నేల కొరిగింది. ఎకరాకు రూ. 50 వేలు ఖర్చు చేశారు, ప్రతి రైతు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఇంత వరకు అధికారులు ఎవరైనా వచ్చారా? ముఖ్యమంత్రి భూమ్మీద తిరగకుండా ఆకాశంలో తిరుగుతున్నారు. ప్రజల తరవున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా? రైతులు ఎవరూ కోలుకునే పరిస్థితి లేదు. టీడీపీ హయాంలో ఎప్పటికప్పుడు పంటకాలువల్లో వూడిక తీశాం. కానీ నేడు ఎక్కడైనా పంటకాలువల్లో వూడిక తీశారా? డ్రెయిన్స్ శుభ్రం చేశారా? మురుగునీరు పొలాల్లోకి వెళ్లి పొలాలు మునిగిపోతున్నాయి. జూలైలో మీరంతా నారు మళ్లు వేశారు, కానీ ప్రభుత్వం నీల్లివ్వకపోయిన కష్టపడి పంట నిలువుకున్నారు చేతికొచ్చిన పంట తుఫాన్ దాటికి నేలపాలయ్యింది. జగన్ రెడ్డికి బంగాళ దుంపలకు, ఉల్లి గడ్డలకు తేడా తెలియదు. పొటాటో అంటే ఏంటని రైతుల్ని అడుగుతున్నారు. ఇంతకంటే దారుణం ఏమైనా ఉందా? జగన్ రెడ్డికి తప్పుడు పనులు చేయటం తప్ప ఇంకేం తెలియదు. రేపల్లెలో లక్ష ఎకరాల్లో పంట సాగు చేస్తే 60 వేల ఎకరాల్లో నష్టం జరిగింది. బాపట్లలో 45 వేల ఎకరాలు సాగు చేస్తే 45 వేల ఎకరాలు నష్టపోయింది.

ఒక్క ఈ ప్రాంతంలోనే ఇన్ని వేల ఎకరాల్లో నష్టం వాటిల్లిందంటే ఇక రాష్ట్రం మొత్తం ఎన్ని లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లివుంటుంది? హుద్ హుద్ తుఫాన్ సమయంలో తుఫాన్ కంటే ముందుగా నేను విశాఖ వెళ్లి అక్కడి ఉండి పరిస్థితులు చక్కదిద్దా. వైసీపీ మంత్రులు సాధికార యాత్ర అంటూ తిరుగుతున్నారు. వాళ్ల మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప చేతలు గడప కూడా దాట లేదు. చేతకాని పాలనతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. నాలుగున్నరేళ్ల నుంచి పంట కాలువలు బాగుచెయ్యకుండా తవ్వకుండా ఏం చేస్తున్నారు? పంట కాలువలు తవ్వితే నేడు రైతులు నష్టపోయేవారా? నాలుగున్నరేళ్లలో ఒక్క రోడ్డు అయినా వేశారా? అన్ని వ్యవస్థలు విచ్ఛిన్నం చేశారు. ప్రజా వేదికతో మొదలైన జగన్ రెడ్డి విధ్వంసం నేటికీ కొనసాగుతూనే ఉంది. మాట్లాడితే అక్రమ కేసులు పెడుతున్నారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి చదవొద్దు, ఈటీవీ, టీవీ 5 చూడొద్దని జగన్ అంటున్నారు, ఆయన సాక్షి మాత్రమే చదవాలి, సాక్షి టీవీనే చూడాలి అంట. జగన్ రెడ్డి అందర్నీ తన కోసం పనిచేసే బానిసలు అనుకుంటున్నారు. అంత అహంకారం ప్రజాస్వామ్యంలో పనికొస్తుందా? నాలుగున్నరేళ్లలో ప్రజలకు ఈయన చేసిందేంటి? ఫసల్ భీమాను నిర్వీర్యం చేశారు. ప్రతి సంవత్సరం భీమా ఇస్తున్నామంటున్నారు. మీలో ఎవరికైనా ఆ డబ్బులు వచ్చాయా? విపత్తులు వచ్చినవుడే ప్రభుత్వ పనితనం బయటపడుతుంది. మిచౌంగ్ తుఫాన్ తో వైసీపీ చేతకానితనం బయటపడింది. తుఫాన్ వస్తుందని తెలిసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోలేదు. రైతులకు గోనె సంచులు కూడా ఇవ్వలేదు, నేడు నేనొస్తున్నానని తెలిసి చిరిగిపోయిన సంచులు ఇస్తున్నారు. నేను పర్యటనకు వస్తున్నానని తెలిసే ముఖ్యమంత్రి ఇవ్వాళ బయటకొచ్చారు.

అధికార పక్షం భాద్యతాయుతంగా ఉండాలి : ప్రతిపక్షం కంటే అధికార పక్షం భాద్యతాయుతంగా ఉండాలి. కానీ ముఖ్యమంత్రి బాధ్యతాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. టీడీపీ హయాంలో వరికి నష్టపరిహారం హెక్టారుకు రూ. 20 వేలిస్తే నేడు రూ. 15 వేలకు తగ్గించారు. ఎరువు ధరలు, ట్రాక్టర్ ఖర్చులు పెరిగాయి. హెక్టారుకు రూ. 30 నుంచి రూ. 40 వేలివ్వాలి. ఈ ముఖ్యమంత్రి ఇవ్వకపోతే మరో 3 నెలల్లో టీడీపీ ప్రభుత్వం వస్తుంది.

నష్టపోయిన వారందరినీ ఆదుకుంటాం. ప్రజల్లో చైతన్యం రావాలి, ఈ ప్రభుత్వాన్ని నిలదీయాలి. టీడీపీ హయాంలో ఆక్వా కల్చర్ కి రూ. 30 వేలు ఇస్తే దాన్ని రూ. 8200 తగ్గించారు. కనీసం రూ. 50 వేలివ్వాలి. నాడు చనిపోయిన వారికి మేం ఇచ్చిన రూ. 5 లక్షలే ఇస్తున్నారు. మేం ఉంటే రూ. 10 లక్షలు ఇచ్చే వాళ్లం. గాయపడిన వారికి రూ. 1 లక్ష ఇచ్చాం, కానీ వీళ్లు రూ. 12,500 ఇస్తున్నారు. దాన్ని రూ. 2 లక్షలకు పెంచాలి. ఇల్లు కూలిపోతే రూ. 4 లక్షలతో కొత్త ఇళ్లు కట్టించాం. రూ. 1 లక్ష ఇచ్చి ఉచితంగా ఇల్లు కట్టించాలి. దెబ్బతిన్న ఇళ్లకు నాడు రూ. 10 వేలిస్తే నేడు రూ. 5200 తగ్గించారు. దాన్ని రూ. 20 వేలకు పెంచాలి. వైసీపీ ప్రభుత్వం పేదల్ని అన్ని విధాల ఇబ్బందులకు గురి చేస్తోంది. నాకు భాద, ఆవేదన ఉంది కానీ తిట్టాలంటే మనసు రావటం లేదు. ఎన్ని సార్లు చెప్పినా జగన్ రెడ్డికి అర్థం కాదు. తుఫాన్ వచ్చి ఇన్నిరోజులయ్యింది ప్రభుత్వం నుంచి మీకేమైనా సాయం అందిందా? ప్రభుత్వానికి బాధ్యత లేదా? రైతులు, కౌలు రైతులు పేదలు అందరూ తీవ్రంగా నష్టపోయారు. మీ అందరి సహకారంతో రాష్ట్రాన్ని గాడిలో పెడతానని చంద్రబాబు నాయుడు అన్నారు.

# ఎక్కడా సిబ్బంది కొరత రాకూడదు

● సిఎం జగన్ ఆశయానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలి ● వచ్చే ఏడాది ప్రారంభమయ్యే 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో ఫ్యాకల్టీ నియామకంపై విధివిధానాలు సిద్ధం చెయ్యండి ● ఇప్పటినుంచే దృష్టి సారించండి ● సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని ఆదేశాలు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : వైద్య ఆరోగ్య శాఖలో ఎప్పుడు ఎక్కడ ఏ ఒక్క ఖాళీ ఏర్పడినా వెనువెంటనే భర్తీ చెయ్యాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలిచ్చారని , అందుకనుగుణంగా చర్యలు తీసుకుని ప్రభుత్వాసు పత్రులు, వైద్య కళాశాలల్ని బలోపేతం చెయ్యాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినీ సూచించారు. ఇప్పటికే వైద్య ఆరోగ్య శాఖ లో 53 వేలకు పైగా సిబ్బందిని నియమించుకోగలిగామని ఆమె అన్నారు. ప్రతి పేద వానికీ వైద్య సేవలు అందుబాటులోకి తేవాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న తపన పడుతున్నారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు సైతం స్పెషలిస్ట్ వైద్యుల సేవలు ఉచితంగా అందించడాన్ని సిఎం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు.

వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభమయ్యే 5 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలో సరిపడా ఫ్యాకల్టీ మరియు సిబ్బంది నియామకానికి సంబంధించి ఇప్పట్నించే చర్యలు ప్రారంభించాలని వైద్య ఆరోగ్య శాఖామంత్రి విడదల రజనీ ఆదేశించారు. వచ్చే ఏడాది నుండి మార్కాపురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల, పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రారంభమయ్యే మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ తరగతుల నిర్వహణకు విధివిధానాలు సిద్ధం చెయ్యాలన్నారు. వచ్చే ఏడాది ప్రారంభమయ్యే 5 ప్రభుత్వ వైద్య కళాశాలలో బోధన , బోధనేతర సిబ్బంది నియామకాలపై వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం నాడు మంగళగిరి లోని ఎపిఐఐసి టవర్స్ ఏడో ఫ్లోర్ కాన్ఫరెన్స్ హాల్లో మంత్రి విడదల రజనీ సమీక్షించారు. ముఖ్యంగా బోధన సిబ్బంది నియామకాల్ని కాంట్రాక్టు, రెగ్యులర్ విధానంలో ఎలా చేపట్టాలన్న విషయంలో ప్రతిపాదనల్ని సిద్ధం చేయాలన్నారు. కాంట్రాక్టు విధానంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లకు రెమ్యునరేషన్ ఇవ్వడం, అలాగే ప్రస్తుతం పనిచేస్తున్న బోధన సిబ్బంది పిల్లలకు ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపులో రిజర్వేషన్లు కల్పించే అవకాశాన్ని కూడా పరిశీలించాలని మంత్రి రజనీ సూచించారు. ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని 17 కొత్త వైద్య కళాశాలల్ని నెలకొల్పడం ద్వారా రాష్ట్రంలో వైద్య విద్యను మరింత అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వ రంగంలో వైద్య కళాశాలల ఏర్పాటు మునుపెన్నడూ జరగలేదన్నారు.

ఈ విషయంలో దేశమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోందన్నారు. రానున్న విద్యా సంవత్సరం లో ప్రారంభమయ్యే 5 కొత్త వైద్య కళాశాలల్లో ఫ్యాకల్టీ నియామకానికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆమె ఆదేశించారు. ఇందుకోసం సిఎంసి వెల్లూరు లో అనుసరిస్తున్న విధానంపై కూడా ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఇప్పటికే ప్రారంభమైన వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ విద్యార్థుల హాజరు శాతం తగ్గుతున్నట్లు తన దృష్టికొచ్చిందని , దీనిపై ఆరా తీసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల్ని కౌన్సెలింగ్ చేయడం ద్వారా హాజరు శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణ బాబు, సెక్రటరీ డాక్టర్ మంజులా హోస్మని , సెకండరీ హెల్త్ డైరెక్టర్ మరియు ఆరోగ్య శ్రీ సిఇవో డాక్టర్ వెంకటేశ్వర్ , డిఎంఈ డాక్టర్ నరసింహం , డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ బాబ్జీ, రిజిస్ట్రార్ డాక్టర్ రాధికా రెడ్డి తదితరులు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

# ఫామ్ హౌస్‌లో జారి పడ్డ కేసీఆర్

● యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సీఎం
● కేసీఆర్ గాయపడ్డారనే వార్తతో ఆందోళనకు గురయ్యానన్న చంద్రబాబు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తుంటి ఎముక విరిగిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన యశోద ఆసుపత్రిలో ఉన్నారు. మరోవైపు ఆయన త్వరగా కోలుకోవాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. కేసీఆర్ గాయపడటంపై టీడీపీ అధినేత చంద్రబాబు, యువనేత నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. కేసీఆర్ గాయపడ్డారనే వార్త విని ఆందోళనకు గురయ్యానని చంద్రబాబు తెలిపారు. త్వరగా, సంపూర్ణంగా ఆయన కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు. గాయం నుంచి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

# వికలాంగులకు ఫ్రీ బస్ సౌకర్యం కల్పించాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 9 నుండి అమలు చేస్తున్న ఫ్రీ బస్ సౌకర్యం మహిళలతో పాటు వికలాంగులకు కూడా వర్తింపజేయాలని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్,బిఆర్ఎస్ నేత డా.కెతిరెడ్డి వాసుదేవ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు పత్రిక ప్రకటనను విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో భాగంగా మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం అమలు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. సమాజంలో మిగతా వర్గాల కంటే ఎక్కువగా వికలాంగులు వెనుకబడి ఉన్నారని వీరిని ఆదుకోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విదంగా రూ.4016/- పెన్షన్ తో పాటు అనేక కార్యక్రమాలు చేపట్టి వారి ఆర్థికాభివృద్ధికి కృషిచేసిందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో దాదావుగా 6 లక్షల మంది వికలాంగుల పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని వీరికి ఇప్పటికే 50% రాయితీతో బస్ పాస్ సౌకర్యం ఉందని, వీరికి ఉచి తంగా బస్సు సౌకర్యం కల్పించినట్లయితే వికలాంగులు మరింత ఎదగడానికి అవకాశం ఉంటుందని అన్నారు. మహిళలతోపాటు వికలాంగులకు ఫ్రీ బస్ సౌకర్యాన్ని కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టో లో కూడా పొందుపరిచిన విషయాన్ని గుర్తు చేశారు.

దీనివల్ల ప్రభుత్వానికి పెద్ద భారం కూడా పడదని కావున రాష్ట్ర ప్రభుత్వం మానవీ య కోణంలో ఆలోచించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మహిళలతో పాటు వికలాంగులకు కూడా ఫ్రీబస్ సౌకర్యాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# అంచెలంచెలుగా ఎదిగిన భట్టి విక్రమార్క



## ఉపముఖ్యమంత్రిగా కీలక అవకాశం

**ఆయన కుటుంబ నేపథ్యమే కాంగ్రెస్ భావజాలం. సాధారణ కార్యకర్త నుంచి అధిష్ఠానానికి విధేయతగా ఉంటూ తనదైన శైలిలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన నేతా గణంలో ముఖ్యుడు భట్టి విక్రమార్క. తెలంగాణలో హస్తం పార్టీ పుంజుకునేందుకు రేవంత్‌రెడ్డితో పాటు సీఎల్పీ నేతగా భట్టి చేసిన కృషి విస్మరించలేం. దళిత నాయకుడిగా ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టిన ఆయన, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఏర్పడిన తొలి కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక అవకాశం దక్కించుకున్నారు. ఎన్ని అవరోధాలు ఎదురైన మొక్కవోని దీక్షతో పనిచేసిన భట్టి విక్రమార్క పార్టీ నిర్ణయాన్ని శిరసావహిస్తూ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు.**

### రాజకీయ కుటుంబం

మల్లు భట్టి విక్రమార్కది ముందు నుంచే రాజకీయ కుటుంబం. మల్లు కుటుంబంలో భట్టి విక్రమార్క కంటే ముందే.. అనంత రాములు, మల్లు రవి రాజకీయంలో ఉన్నారు. మల్లు అనంత రాములు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారు. ఆయన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి ఎంపిగా ప్రాతినిధ్యం వహించారు. ఆయన ఆకస్మిక మరణంతో మల్లు రవి నాగర్ కర్నూల్ నుంచి ఎంపిగా పోటీ చేసి గెలిచారు. అనంతరం.. జడ్చర్ల నుంచి మల్లు రవి ఎంఎల్ఏగా కూడా గెలిచారు.

మల్లు అనంతరాములు మరణం తర్వాతే భట్టి విక్రమార్క కూడా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ సిఎంగా ఉన్న సమయంలో పార్టీలో భట్టి చు-రుకుగా వ్యవహరించారు. 2007లో జరిగిన ఖమ్మం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఎల్‌సిగా భట్టి గెలుపొందారు. 2009 వరకు ఎమ్మెల్సీగా కొనసాగిన భట్టి అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నుంచి ఎంఎల్ఏగా పోటీ చేసి గెలిచారు. అప్పటివరకు సిపిఎం కంచుకోటగా ఉన్న మధిరలో ఆయన గెలిచి రికార్డు సృష్టించారు. ఆ తర్వాత 2014, 2018 ఎన్నికల్లోనూ మధిర నుంచి గెలిచి హ్యాట్రిక్ కొట్టగా 2023లోనూ విజయం సాధించారు.

### విద్య

విక్రమార్క హైదరాబాదులోని కళాశాల నుంచి గ్రాడ్యుయేషన్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు.

నేను కాంగ్రెస్ మనిషిని. పార్టీకి విధేయుడిని. నా విధేయతే నాకు పెద్ద బలం. ఎన్ఎస్‌యూఐ, యూత్‌కాంగ్రెస్ నుంచి వచ్చి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ప్రచార కమిటీ చైర్మన్‌గా పనిచేశా. అసెంబ్లీలో చీఫ్ విప్, డిప్యూటీ స్పీకర్ హోదాల్లో పాలనానుభవం సంపాదించా. సీఎల్పీ నాయకుడిగా రాష్ట్ర ప్రజలెదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజల అభిమానం చూరగొన్నా. వారి అభిమానమే నాకు బలగం. పార్టీకి సంస్థాగత వారసుడిని. నాకు ప్రాధాన్యం ఇవ్వడంలో తప్పేముంటుంది.

### ఓటమి ఎరుగని నాయకుడిగా

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1990-92 వరకు ఆంధ్రా బ్యాంక్ డైరెక్టర్‌గా మల్లు భట్టి విక్రమార్క పనిచేశారు. 2000లో రాజకీయ అరంగేట్రం చేశారు. పీసీసీ సెక్రటరీగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు 2000-2003 వరకు పిసిసి సెక్రటరీగా మల్లు భట్టి విక్రమార్క కొనసాగారు. 2007లో ఖమ్మం జిల్లా నుంచి ఎమ్మెల్సీగా గెలుపొందారు.

తెలంగాణ ముఖ్యమంత్రి పదవి కోసం చివరి నిమిషం వరకు పోరాడిన భట్టి విక్రమార్క చివరకు డిప్యూటీ సిఎంతో సరిపెట్టుకున్నారు. అయితే ఇద్దరు డిప్యూటీ సిఎంలు ఉంటారనే ప్రతిపాదనకు సుముఖత వ్యక్తం చేయక పోవడంతో చివరకు భట్టి ఒక్కరికే ఆ పదవి దక్కనుంది. తెలంగాణ సిఎం రేసులో భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ చివరి నిమిషం వరకు ప్రయత్నాలు చేశారు. చివరకు అధిష్టానం రేవంత్‌కే మొగ్గు చూపడంతో వారు వెనక్కి తగ్గాల్సి వచ్చింది. తాజా తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ ప్రమాణ స్వీకార వేడుకలోనూ మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించడం విశేషం. ఈ పరిణామం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఖమ్మం జిల్లాకు అరుదైన గౌరవాన్ని తెచ్చిపెట్టింది.

## భట్టి విక్రమార్క ప్రొఫైల్..

ప్రస్తుతం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరఫున ఖమ్మం జిల్లా మధిర అసెంబ్లీ నియోజకవర్గం శాసన సభ్యుడిగా నాలుగవ సారి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

**జననం** - 1961 జూన్ 15, స్నానాల లక్ష్మీపురం గ్రామం, వైరా మండలం, ఖమ్మం జిల్లా,

**తల్లిదండ్రులు** - అఖిలాండ, మాణిక్యమ్మ

**జీవిత భాగస్వామి** -నందిని

**సంతానం** - సూర్య విక్రమాదిత్య, సహేంద్ర విక్రమాదిత్య



ఎమ్మెల్సీగా ఎంపికైంది మొదలు, ఇప్పటివరకు సాగుతున్నారు. 2009 నుంచి 2011 వరకు చీఫ్ విప్‌గా పని చేశారు. 2011 నుండి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభకు డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించారు. కాంగ్రెస్ అధిష్టానం 2015లో భట్టి విక్రమార్కను టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ప్రకటించింది. ద. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూడా భట్టి విక్రమార్క గెలిచారు. ఇలా మధిర నుంచి వరుసగా 2009, 2014, 2018లో గెలుపొంది హ్యాట్రిక్ నమోదు చేశారు. దీంతో ఓటమి ఎరుగని నాయకుడిగా బోడేపూడి వెంకటేశ్వరరావు తర్వాత మధిర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించిన రెండో వ్యక్తిగా విక్రమార్క నిలిచారు. 2018 ప్రతిపక్ష నేతగా భట్టి అసెంబ్లీలో ప్రజా గొంతుకగా ప్రశ్నలు ఎక్కుపెడుతూ ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే ప్రయత్నం చేశారు. 2018లో తెలంగాణ అసెంబ్లీలో సీఎల్పీ నేతగా భట్టి ఎన్నికయ్యారు. అలాగే 2019 నుండి 2023 వరకు తెలంగాణ కాంగ్రెస్ శాసనసభ పక్ష నేతగా వ్యవహరించారు. 2023 ఎన్నికల్లో కూడా మధిర ప్రజలు మల్లు భట్టి విక్రమార్క ను గెలిపించారు.

### కాంగ్రెస్ పార్టీకి నూతన జవసత్వాలు

కాంగ్రెస్ పార్టీకి నూతన జవసత్వాలు తీసుకురావడంలో భట్టి విక్రమార్క కీలకపాత్ర పోషించారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో కీలక నేతగా ఉన్న ఆయనకు ప్రభుత్వంలో సముచిత స్థానం దక్కింది. మధిర నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగుసార్లు విజయ ఢంకా మోగించిన భట్టికి దళిత సామాజిక వర్గానికి చెందిన నాయకుడిగా, దళితుల హక్కుల కోసం పోరాడి విశేషంగా కృషి చేశారన్న గుర్తింపు ఉంది. ! పార్టీ నుంచీ ఎంతో మంది వెళ్లినా... ఎన్ని వైఫల్యాలు ఎదురైనా...దృఢ నిశ్చయంతో ముందుకెళుతూ... నేడు కాంగ్రెస్ సర్కారుని కొలువదీర్చడంలో భట్టి పాత్ర కీలకం. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఏర్పాటవుతున్న తొలి కాంగ్రెస్ ప్రభుత్వంలో భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం పదవిని కట్టబెట్టింది. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రేవంత్ రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేయగా ఆయన కేబినెట్‌లో భట్టి విక్రమార్క అను నేను అంటూ అమాత్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు.

## వైఎస్ దైవం

మల్లు భట్టి విక్రమార్క.. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో నాలుగవసారి బంపర్ మెజార్టీతో మధిర నియోజకవర్గం నుంచి గెలుపొందారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో.. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ప్రమాణ స్వీకారానికి వెళ్లేముందు ఇంట్లో పూజలు చేశారు భట్టి. ఆ సమయంలో పూజ గదిలో వైఎస్సార్ ఫోటో కూడా ఉండటం అందరి దృష్టిని ఆకర్షించింది. భట్టి.. మాజీ సీఎం, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డిని విపరీతంగా అభిమానిస్తారు.. ఆరాధిస్తారు. భట్టి రాజకీయంగా ఎదిగేందుకు వైఎస్సార్ ఎంతగానో కృషి చేశారు. అంతకముందు ఎమ్మెల్సీగా పనిచేసిన భట్టికి 2009లో తొలిసారి కాంగ్రెస్ టికెట్ ఇచ్చారు వైఎస్సార్. ఆ ఎన్నికల్లో గెలవడంతో భట్టిని 2009-11 మధ్య ఉమ్మడి ఏపీ చీఫ్ విప్‌గా నియమించారు. వైఎస్ మరణాంతరం 2011- 2014 మధ్య ఉమ్మడి ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా విధులు నిర్వర్తించారు భట్టి విక్రమార్క. ఇలా తొలిసారి గెలిచిన ఆయనకు విశేష పదవులు దక్కాయి. అందులో వైఎస్ పాత్ర ఎంతో ఉంది. అందుకే భట్టి.. వైఎస్సార్‌ను దైవంలా భావిస్తారు. ఆయన గురించి తలుచుకున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎమోషనల్ అవుతారు.



### మలుపు తిప్పిన పాదయాత్ర

తెలంగాణలో చావు బతుకుల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఊపిరిలూదేందుకు మల్లు భట్టి విక్రమార్క తనదైన కృషి చేశారు. 2023లో కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం తెచ్చేందుకు ప్రజలకు అందుబాటులో ఉన్న విక్రమార్క పీపుల్స్ మార్చ్ ద్వారా ప్రజలకు తామున్నామని అభయహస్తం ఇవ్వడంలో తనదైన మార్క్ కనబరిచారు. పీపుల్స్ మార్చ్ పేరుతో 2023 మార్చి 16న ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ అసెంబ్లీ నియోజకవర్గం పిప్పిరి గ్రామం నుంచి నుంచి మధిర వరకు 1360 కిలో మీటర్ల మేర పాదయాత్ర చేశారు. ఈ యాత్ర 17 జిల్లాలు, 36 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా సాగింది. యాత్రలో అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ.. కష్టసుఖాలు తెలుసుకుంటూ.. కాంగ్రెస్ పార్టీని జనాల్లోకి భట్టి తీసుకెళ్లారు. ఖమ్మం రూరల్ మండలంలోని తల్లంపాడు దగ్గర పైలాన్ ను ఆవిష్కరించి ముగింపు 2023 జులై 2న జరిగింది. చివరి రోజు రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా జన గర్జన సభను నిర్వహించారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టటంలో భట్టి పాదయాత్ర కూడా ఓ కారణంగా చెప్పకుండా ఉండలేం.

# స్ట్రీమింగ్‌కు రెడీ అవుతున్న మంగళవారం



పాయల్ రాజ్‌పుత్ లీడ్ రోల్ లో నటించిన మంగళవారం సినిమా రీసెంట్‌గా ఆడియెన్స్ ముందుకొచ్చి ఘన విజయాన్ని అందుకుంది. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుని బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. సైకలాజికల్ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు అజయ్ భూపతి మంగళవారం సినిమాను రూపొందించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, అజ్మల్ అమీర్, రవీంద్ర విజయ్, కృష్ణ చైతన్య, అజయ్ ఘోష్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. సిల్వర్ స్క్రీన్ పై సక్సెస్ ఫుల్ గా రన్ అయిన ఈ సినిమా త్వరలో డిజిటల్ ప్రీమియర్ కు రెడీ అవుతోంది. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో మంగళవారం సినిమా త్వరలో తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సినిమా ప్రీమియర్ డేట్ ను త్వరలో అనౌన్స్ చేయబోతున్నారు. ఈ నెలలోనే మంగళవారం సినిమా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ప్రీమియర్ కానుంది. బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ సినిమా ఓటీటీ రికార్డ్స్ కూడా క్రియేట్ చేసే అవకాశాలు ఉన్నాయి.

# సత్యభామలో అమరేందర్ క్యారెక్టర్‌లో నవీన్ చంద్ర



స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న కొత్త సినిమా సత్యభామ. ఈ చిత్రంలో కాజల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్ లో నటిస్తోంది. సత్యభామ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. మేజర్ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. సుమన్ చిక్కాల దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ లో ఉందీ సినిమా. ఇవాళ సత్యభామ సినిమా నుంచి టాలెంటెడ్ యాక్టర్ నవీన్ చంద్ర నటిస్తున్న అమరేందర్ క్యారెక్టర్ లుక్ ను రిలీజ్ చేశారు. ఈ సినిమాలో నవీన్ చంద్ర పర్ ఫార్మెన్స్ టెర్రిఫిక్‌గా ఉంటుం దని మేకర్స్ వెల్లడించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో తెరకెక్కుతున్న ఈ సినిమా చిత్రీకరణ జరుగుతుంది.

# యష్, గీతూ మోహన్ దాస్, భారీ బడ్జెట్ మూవీ

ఏడాదిన్నరగా ఆయన కొత్త సినిమాను ఎప్పుడు వస్తుందా అని అభిమానులు, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఇన్ని రోజులు సైలెన్స్ను పాటించిన హీరోయష్ తన కొత్త సినిమాను ప్రకటించారు. టాక్సిక్ - ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్స్ అప్స్ పేరుతో తెరకెక్కుతుంది. సెన్సేషన్ పాన్ ఇండియా స్టార్ రాకింగ్ స్టార్ యష్, అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్న డైరెక్టర్ గీతూ మోహన్దాస్ క్రేజీ కాంబినేషన్లో ఈ భారీ బడ్జెట్ చిత్రం రూపొందుతుంది. ఓ అద్భుతమైన సినిమాను ప్రేక్షకులకు అందించాలనే తపనతో, ఓర్పుతో, విజన్తో వీరిద్దరూ సమయాన్ని తీసుకుని ఓ గొప్ప టీమ్ను సిద్ధం చేసుకున్నారు. వీరిద్దరి కాంబోలో రాబోతున్న సిని మాపై పలు ఉహాగానాలు వినిపించాయి. ఈ క్రమంలో వారు మూవీ టైటిల్ను టాక్సిక్ - ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్స్ అప్స్ అని ప్రకటిస్తూ గ్లింప్స్ను విడుదల చేశారు. అందులోని విజువల్స్, మూవీ స్కేల్, పర్ఫె క్షన్ కనిపిస్తున్నాయి. వీడి యోను గమనిస్తే అందులో మూవీ టైటిల్ టాక్సిక్ - ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్స్ అప్స్ అనే టైటిల్తో పాటు మరో సర్ప్రైజ్ ఇచ్చారు. సినిమా రిలీజ్ డేట్ను ప్రకటించటం అందరినీ మరింత ఆశ్చర్యపరిచింది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత వెంకట్ కె.నారాయణ మాట్లాడుతూ రాకింగ్ స్టార్ యష్తో సినిమా చేయబో తుండటం ఎంతో ఆనందాన్నిచ్చే విష యం. ఈ అద్భుతాన్ని ప్రపంచానికి ఎప్పుడెప్పుడు చూపించాలా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను అన్నారు.




# కళ్యాణ్ అమ్యూస్మెంట్ పార్క్ చిరస్థాయిగా నిలిచిపోతుంది



గత రెండేళ్ళుగా నా పూర్తి ఏకాగ్రత చెన్నై లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కళ్యాణ్ అమ్యూస్మెంట్ పార్క్‌పై వుంది. త్వరలోనే అది ప్రారంభమౌతుంది. బాలకృష్ణ గారితో సినిమా చేయాలని ఎదురు చూస్తున్నాం. ఆయన ఎప్పుడు సినిమా చేద్దామంటే అప్పుడు చేయడానికి సిద్ధంగా వున్నాం అన్నారు ప్రముఖ నిర్మాత సి కళ్యాణ్. ఆయన పుట్టిన రోజు సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. సహాయ దర్శకుడిగా నా కెరీర్ మొదలైయింది. దాదాపు 83 చిత్రాలని చాలా విజయవంతంగా చేశాం. నెక్స్ట్ బాలకృష్ణ గారితో సినిమా చేయాలని ఎదురు చూస్తున్నాం. ఆయన ఎప్పుడు సినిమా చేద్దామంటే అప్పుడు చేయడానికి సిద్ధంగా వున్నాం. బాలకృష్ణ గారితో సినిమా చేయాలనేది మా కోరిక. నిర్మాతని నిర్మాతగా గౌరవించే కథానాయకుడు ఆయన. అందుకే బాలకృష్ణ గారు అంటే మాకు చాలా అభిమానం. గత రెండేళ్ళుగా నా పూర్తి ఏకాగ్రత చెన్నై లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కల్యాణ్ అమ్యూస్మెంట్ పార్క్‌పై వుంది. తమిళ్ న్యూ ఇయర్స్ డేకి ఆవిష్కరించా లని చాలా ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నాం. తమిళనాడు ముఖ్యమంత్రి గారికి కూడా ఈ ప్రాజెక్ట్ ని త్వరగా ప్రారంభించాలనే ఉత్సాహంగా వుంది. ఎందుకంటే సిటీలో ఇలాంటి ప్రాజెక్ట్ రావడం అనేది ప్రభుత్వానికి చాలా మంచి పేరు తీసుకొస్తుంది. ప్రభుత్వం, అధికారులు, అక్కడి ప్రజల నుంచి మంచి సపోర్ట్ లభిస్తుంది. చిరస్థాయిగా నిలిచిపోయే ప్రాజెక్ట్ ఇది. ఇంత అద్భుతమైన ప్రాజెక్ట్ ని నిర్మించే అవకాశం రావడం దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తున్నాను. కళ్యాణ్ అమ్యూస్మెంట్ పార్క్ అద్భుతంగా వుంటుంది. చాలా వినో దాన్ని పంచుతుంది. ఇండియాలో తొలిసారి అందులో స్కై థియేటర్ ఏర్పాటు చేస్తున్నాం. కళ్యాణ్ అమ్యూస్మెంట్ పార్క్ ప్రారంభం తర్వాత మంచి ఆదాయాలు సంపాదిస్తామనే నమ్మకం వుంది. వచ్చిన ఆదాయాన్ని సినిమాల నిర్మాణం కోసం ఖర్చు చేస్తాం. కడదాక సినిమాలు తీస్తూనే వుంటాం. కళ్యాణ్ అమ్యూస్మెంట్ పార్క్ లాంటి ప్రాజెక్ట్‌ని ఏపీలో నిర్మించే అవకాశం వస్తే తప్పకుండా చేస్తాను.



# ఆలియా ఎంట్రీకి సౌదీ షేక్

సౌదీ అరేబియా-జెడ్డాలో బాలీవుడ్ సెలబ్రిటీల హంగామా ఇప్పుడు చర్చనీయాంశం. రెడ్ సీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో తారల తళుకుబెళుకులు ఆకర్షిస్తున్నాయి. ఇప్పటికే పలువురు భామలు రెడ్ కార్పెట్ వాక్ లకు సంబంధించిన ఫోటోషూట్లు వైరల్ అయ్యాయి. తాజాగా ఆలియా భట్ ఆఫ్-షోల్డర్ గౌనులో ప్రత్యక్షమైంది. ఆలియా భట్ ఇన్స్టాగ్రామ్లో ఈ అద్భుతమైన ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్ గా మారాయి. సౌదీ అరేబియా- జెడ్డాలో జరుగుతున్న రెడ్ సీ ఫిల్మ్ ఫెస్టివల్ మూడో ఎడిషన్ కోసం భారీగా తారాగణం తరలి వెళ్లారు. తాజాగా షేర్ చేసిన ఫోటోతో పాటు.. ఆలియా సింపుల్ కొటేషన్ ని షేర్ చేసారు. "స్మైల్ .. మెరువు.. సౌదీ" అని వ్యాఖ్యను జోడించింది. ఇంతకుముందు ఎంబ్రాయిడరీ చేసిన న్యూడ్ ఆఫ్-షోల్డర్ షిమ్మరీ టాప్తో మ్యాచింగ్ లాంగ్ స్కర్ట్ తో కనిపించిన ఆలియా ఇంతలోనే హాఫ్ షోల్డర్ గులాబీ డిజైన్‌లతో కూడిన దుస్తుల్లో కనిపించింది. ఫెస్టివల్ మూడవ ఎడిషన్లో హాలీ బెర్రీ - గ్వినేత్ పాల్ట్రో వంటి హాలీవుడ్ ప్రముఖులతో కలిసి ఆలియా 'ఇన్-కన్వర్సేషన్' సైడ్బార్ విభాగంలో చేరనుందని తెలిసింది. ఇక ఇదే వేదిక వద్ద రణవీర్ సింగ్, కత్రినా కైఫ్, బాలీవుడ్ లెజెండ్ కరణ్ జోహార్ కనిపించారు. యాస్మిన్ సబ్రీ, విల్ స్మిత్ లాంటి హాలీవుడ్ లెజెండ్ లు ఎటెండయ్యారు. డెడ్లైన్ వివరాల ప్రకారం... రెడ్ సీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ మొహమ్మద్ అల్-టర్కీ ఈ వేడుకల సారాంశం గురించి ఇలా అన్నారు. "ఈ సంవత్సరం ఇన్ కన్వర్సేషన్ లైనప్లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిశ్రమల నుంచి కొన్ని పాపులర్ పేర్లు ఉన్నాయి. ఫెస్టివల్ అనేది సినిమా రంగంలో పని విషయమై ప్రేరణ అందించడానికి ఉపకరిస్తుంది. మన ఊహలను నిజం చేస్తూ, వెలుగులోకి తెచ్చే మల్టీహైఫనేట్ సృష్టికర్తల నుండి.. అందమైన కథలకు జీవం పోసే నటీనటుల వరకు - ఈ వేదికకు విచ్చేస్తున్నారు.." అన్నారాయన. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. దర్శకుడు వాసన్ బాలా తెరకెక్కించనున్న 'జిగ్రా'లో ఆలియా నటించనుంది. ఈ చిత్రం 27 సెప్టెంబర్ 2024న థియేటర్లలోకి వస్తుంది. ప్రియాంక చోప్రా- కత్రినా కైఫ్లతో పాటు, దర్శకుడు ఫర్హాన్ అక్తర్ తదుపరి చిత్రం 'జీ లే జరా'లోను ఆలియా నటించనుంది.




# లీగల్ నోటీసులు ఇచ్చిన ప్రభాస్ భామ

తెలుగు సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ గా నటించి, ఇక్కడ మంచి ఆఫర్లు.. హిట్స్ పడక పోవడంతో ఉత్తరాదికి షిఫ్ట్ అయిన కృతి సనన్ అక్కడ స్టార్ హీరోయిన్ గా పేరు దక్కించుకుంది. బాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్స్ జాబితాలో నిలిచిన ఈ అమ్మడు ఇటీవల ప్రభాస్ కు జోడీగా ఆదిపురుష్ సినిమాలో జానకి పాత్రలో నటించి మెప్పించింది. తెలుగు ప్రేక్షకులతో పాటు అన్ని భాషల ప్రేక్షకులు కూడా జానకి పాత్రలో కృతి సనన్ ని స్వీకరించారు. ఆమె తన నటనతో మెప్పించింది. అంతా బాగానే ఉంది అనుకుంటున్న సమయంలో ఇటీవల ఒక టాక్ షో లో పాల్గొన్న ఈ అమ్మడు ట్రేడింగ్ యాప్స్ ను సమర్థిస్తూ వ్యాఖ్యలు చేశారు అంటూ చాలా మీడియా సంస్థలు కథనాలు రాయడం జరిగింది.

వాళ్లకి లీగల్ నోటీసులు ఇచ్చిన ప్రభాస్ హీరోయిన్ ఇప్పటికే తన గురించి తప్పుడు కథనాలు రాసి, ట్రేడింగ్ యాప్స్ కి తాను మద్దతు తెలిపినట్లుగా వార్తలు రాసిన వాళ్లకి లీగల్ నోటీసులు ఇచ్చిన ప్రభాస్ హీరోయిన్ తెలుగు సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ గా నటించి, ఇక్కడ మంచి ఆఫర్లు.. హిట్స్ పడక పోవడంతో ఉత్తరాదికి షిఫ్ట్ అయిన కృతి సనన్ అక్కడ స్టార్ హీరోయిన్ గా పేరు దక్కించుకుంది. బాలీవుడ్ లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్స్ జాబితాలో నిలిచిన ఈ అమ్మడు ఇటీవల ప్రభాస్ కు జోడీగా ఆదిపురుష్ సినిమాలో జానకి పాత్రలో నటించి మెప్పించింది. తెలుగు ప్రేక్షకులతో పాటు అన్ని భాషల ప్రేక్షకులు కూడా జానకి పాత్రలో కృతి సనన్ ని స్వీకరించారు. ఆమె తన నటనతో మెప్పించింది. అంతా బాగానే ఉంది అనుకుంటున్న సమయంలో ఇటీవల ఒక టాక్ షో లో పాల్గొన్న ఈ అమ్మడు ట్రేడింగ్ యాప్స్ ను సమర్థిస్తూ వ్యాఖ్యలు చేశారు అంటూ చాలా మీడియా సంస్థలు కథనాలు రాయడం జరిగింది. ఆ కథనాలపై కృతి సనన్ సీరియస్ అయింది. తాను చేసిన వ్యాఖ్యలను, చెప్పని విషయాలను ఎందుకు తనపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ఆమె అసహనం వ్యక్తం చేసింది. ఇప్పటికే తన గురించి తప్పుడు కథనాలు రాసి, ట్రేడింగ్ యాప్స్ కి తాను మద్దతు తెలిపినట్లుగా వార్తలు రాసిన వారిపై చట్టపరమైన చర్యలకు సిద్ధమైనట్లుగా ఆమె పేర్కొంది. పలు మీడియా సంస్థలకు లీగల్ నోటీసులు పంపించడం ద్వారా సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్లు అయింది. ముందు ముందు తన గురించి తప్పుడు కథనాలు రాసిన వారికి కచ్చితంగా మరింత కఠినంగా చర్యలు తీసుకుంటాను అన్నట్లుగా కూడా కృతి సనన్ వార్నింగ్ ఇచ్చింది. ఈ మాత్రం సీరియస్ గా లేకుంటే ఇష్టానుసారంగా రాసేస్తారని ఇండస్ట్రీ వర్గాల వారు కూడా కృతికి మద్దతుగా నిలుస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.